విశాలాంధ్ర
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

అఖిల భారత మహా సభలను జయప్రదం చేయాలని కరపత్రాలు పంపిణీ : సీఐటీయూ

విశాలాంధ్ర-ఆత్మకూరు : ఆత్మకూరు పట్టణంలో భవన నిర్మాణ కార్మికులకు కరపత్రాలు సిఐటియు అధ్యక్షులు ఆత్మకూరు నాగయ్య పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నాగయ్య మాట్లాడుతూ డిసెంబర్ 31 నుండి జనవరి 4వ తేదీ వరకు విశాఖపట్నంలో జరిగే సిఐటియు అఖిలభారత మహాసభలు జరగనున్నాయని వాటిలో కార్మికులు అందరూ పాల్గొని అఖిలాంధ్ర మహా సభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్మికుల హక్కుల కోసం సిఐటియు నిత్యం పోరాటాలు కొనసాగిస్తున్నామని ఈ సందర్భంలో గుర్తు చేస్తూ, కార్మికుల పనిగంటలను పెంచుతూ కేంద్ర ప్రభుత్వం ఇస్తున్నటువంటి నల్ల జీవోలను, రద్దు చేసే వరకు సిఐటియు కార్మికుల పట్ల అండగా గా ఉంటుందని ఆయన అన్నారు. ఈ అఖిల భారత మహాసభలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మొట్ట మొదటిసారిగా నిర్వహిస్తున్నట్లు సిఐటియు అధ్యక్షులు ఆత్మకూరు నాగయ్య పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి మహేష్, యుటిఎఫ్ నాయకులు బరిగ శీనయ్య, భవన నిర్మాణ కార్మికుల జిల్లా కమిటీ సభ్యురాలు గోవిందమ్మ, తదితరులు పాల్గొన్నారు.

సంఘంలో కిమ్స్ ఫౌండేషన్ ద్వారా తాగునీటి వసతి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : సంఘంలోని శివాలయంలో కిమ్స్ ఫౌండేషన్ ద్వారా భక్తుల సౌకర్యార్థం తాగునీటి వసతిని రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తుల దాహార్తిని దృష్టిలో ఉంచుకొని మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసిన కిమ్స్ ఫౌండేషన్ వారికి ధన్యవాదాలు తెలుపుతూ వారి సేవను ప్రశంసించారు. పురాతన చరిత్ర వైభవం కలిగిన దేవాలయంలో భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున రానున్న రోజులను దృష్టిలో ఉంచుకొని త్రాగునీటి వసంత కల్పించడం జరిగిందని మంత్రి పేర్కొన్నారు. అనంతరం శివాలయంలో మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు రెవెన్యూ డివిజనల్ అధికారి పావని, మాజీ శాసనసభ్యులు బొల్లినేని కృష్ణయ్య వారి సోదరులు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఒకరోజు ముందుగానే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ. ఎంపీడీఓ

విశాలాంధ్ర-లింగసముద్రం : నూతన సంవత్సరం సందర్భంగా జనవరి 1వ తేదీన పంపిణీ చేయాల్సిన ఎన్టీ ఆర్ భరోసా పెన్షన్ ఒక రోజు ముందుగానే (31-12-2025)పంపిణీ చేయునున్నట్లు ఎంపీడీఓ కట్టా శ్రీనివాస్ తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 31వ తేదీన పెన్షన్ పంపిణీ చేయాలని నిర్ణయించినందున డిసెంబర్ 31వ తేదీన ఉదయం నుంచి పింఛన్లు పెన్షన్ చేయడం జరుగుతుందని అన్నారు.కావున ఈ అవకాశాన్ని మండలంలోని ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లబ్ధిదారులు వినియోగించుకోవాలని తెలియజేశారు.

కోడూరు బీచ్‌లో పర్యాటకుల కోలాహలం

విశాలాంధ్ర-తోటపల్లి గూడూరు తోటపల్లి గూడూరు మండలంలోని కోడూరు బీచ్ ఆదివారం సెలవు సందర్భంగా పర్యాటకుతో కోలాహలం నెలకొంది. ఈ సందర్భంగా తీపి గూడూరు ఎస్సై వీరేంద్రనాథ్ పర్యాటకులకు బందోబస్తు ఏర్పాటు చేశారు.యువతి, యువకులు స్నానాలు చేసి బీచ్ వద్ద ఆటపాటలతో ఉల్లాసంగా గడిపారు.

ప్రజలందరూ శాస్త్రీయ దృక్పథం పెంపొందించాలి

విశాలాంధ్ర-కావలి: కావలి పట్టణంలో రవి నర్సింగ్ హెూం నందు అధ్యక్షులు తోట. వెంకటేశ్వర్లు అధ్యక్షతన విస్తృత కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో కావలి పట్టణ ప్రముఖ డాక్టర్ మరియు కావలి పట్టణ జన విజ్ఞాన వేదిక గౌరవాధ్యక్షులు డాక్టర్ బెజవాడ. రవికుమార్ చే జె.వి.వి-2026 స్టిక్కర్ క్యాలెండరు ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వరుసగా గౌరవాధ్యక్షులు, అధ్యక్షులు డాక్టర్ బెజవాడ. రవికుమార్, తోట. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దేశ అభివృద్ధికి శాస్త్రీయ దృక్పథం ఎంతో అవసరమని, విద్యార్థి దశ నుంచే ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని, అదేవిధంగా సమాజంలో నెలకొన్న అశాస్త్రీయ పోకడలను ఎప్పటికప్పుడ ఎండగట్టడంలో జె.వి.వి ముందుంటుందని, పర్యావరణ పరిరక్షణ, ఆరోగ్యం,విద్య, వైద్యం, డ్రగ్స్ వంటి తదితర అంశాలపై ఈ ఏడాది మరిన్ని అవగాహన కార్యక్రమలను చేపడతామన్నారు. ప్రతి ఒక్కరూ రాజ్యాంగం లోని అధికరణ 51ఏ(హెచ్) ప్రకారము శాస్త్రీయ దృక్పథాన్ని, మానవతా వాదాన్ని పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కావలి పట్టణ జె.వి.వి గౌరవాధ్యక్షులు డాక్టర్ బెజవాడ. రవికుమార్, అధ్యక్షులు తోట. వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి గాదిరెడ్డి. హరనాథ్, కోశాధికారి టి. సుబ్బారామశర్మ, జిల్లా ఉపాధ్యక్షులు పాపిశెట్టి. జానకిరామ్, జె.వి.వి సీనియర్ నాయకులు ఆకుల. రమణయ్య, ఉపాధ్యక్షులు కె. హరినారపరెడ్డి, శ్రీకర్ల. వెంకయ్య, సి. కల్లయ్య, కార్యదర్శులు గాదిరెడ్డి. మురళీకృష్ణ, రాయపాటి. దిలీప్ కుమార్, అమిరిశెట్టి. హజరతయ్య, రాచగిరి. బాబ్జి, కె. జాన్, కార్యవర్గ సభ్యులు షేక్. మొహమ్మద్ రఫి, పి.వి.ఎస్. సుధాకర్ రావు, ఎం. మాలకొండారెడ్డి. దామిశెట్టి. బాల సురేంద్రనాథ్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి డ్రాయింగ్ పోటీలలో అమరావతి విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర - పొదలకూరు నెల్లూరులో ఆదివారం జరిగిన 10వ ఆల్ ఇండియా చిల్డ్రన్ ఆర్ట్ కాంపిటీషన్ పోటీలలో అమీర్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన డ్రాయింగ్ పోటీల్లో అమరావతి విద్యార్థులు ప్రతిభను కనబర్చి గెలుపొందారు. వివిధ పాఠశాలల నుంచి పాల్గొన్న విద్యార్థుల మధ్య జరిగిన ఈ పోటీల్లో అమరావతి విద్యార్థులు తమ సృజనాత్మకతతో న్యాయనిర్ణేతలను ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో అమరావతి హెూటల్ యజమాని కృష్ణారెడ్డి, నారాయణ విద్యాసంస్థల మేనేజర్ విజయభాస్కర్ రెడ్డి చేతుల మీదుగా విజేతలకు ప్రశంసా పత్రాలు,బహుమతులు అందజేశారు.విజయభాస్కర్ రెడ్డి చేతులు మీదుగా అమరావతి స్కూల్ టీచర్ ప్రమీల ఆచార్య విద్యా పురస్కార్ అవార్డు తో సన్మానించారు.ఈ విజయంపై ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

కిమ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వైద్య సేవలు ప్రశంసనీయం: ఆనం

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : సృష్టికి ప్రతి సృష్టి చేసి పుట్టు గుడ్డి తోటి 80 నుండి 100% కలిగిన దృష్టిలోపం ఉన్నవారికి చూపు కనిపించేలా కళ్ళజోళ్ళు అందించి వారి ఉదారతను చాటుకున్నారని కిమ్స్ ఫౌండేషన్ గ్రూపు ప్రతినిధులను రాష్ట్ర దేవాదాయ ధర్మ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి కొనియాడారు.ఆదివారం ఆత్మకూరు నియోజకవర్గం చేజార్ల మండలం మాముడూరు గ్రామంలోని అబ్బూరి మహాలక్ష్మి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో కిమ్స్ ఫౌండేషన్ అండ్ రీచార్డ్ సెంటర్ అచల గ్రూప్ సంయుక్తంగా ఏర్పాటుచేసిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కళ్ళజోళ్ళు పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. కిమ్స్ ప్రతినిధులు అచల గ్రూపు నిధులతో కలసి జ్యోతి ప్రజ్వలన అనంతరం మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ 30 వేల రూపాయల విలువైన ఏఐ కళ్ళజోళ్ళు పరికరాలను తొలివిడతగా నెల్లూరు జిల్లాలోని మాముడూరు గ్రామంలో 220 మందికి అందజేయడం గొప్ప విషయం అన్నారు. కళ్ళజోళ్ళ నిర్వహణలో కిమ్స్ ప్రతినిధులు మరియు అచల గ్రూపు ప్రతినిధులు సంయుక్తంగా కొన్ని రోజులపాటు కళ్ళజోళ్ళు నిర్వహణపై శిక్షణను ఇస్తానని ముందుకు రావడం గొప్ప విషయం అన్నారు. అంగవైకల్యం కలిగిన వారు సహజంగా వారి తల్లిదండ్రులను లేదా దేవునిపై నిందలు మోపుతుంటారని అంతేకాకుండా వేరొకరు సహాయంతో వారి పనులు చేసుకుంటూ ఉంటారని అయితే నేడు అంధత్వం కలిగిన వారికి ఎలాంటి సహాయకులు లేకుండా నేరుగా వారి పనులు చేసుకోవడానికి ఏఐ గ్లాసులు ఎంతో ఉపయోగపడతాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం ఏర్పాటులో కిమ్స్ సిబ్బంది అచలా గ్రూపు సిబ్బందికృషి అభినందనీయమన్నారు. జనజీవన స్రవంతిలో కలవాలని ప్రతి ఒక్క అందునికి ఒక కలగా ఉంటుందని నేడు ఆ కల కళ్ళజోళ్ళు ద్వారా తీర నుందని అన్నారు. ఏఐ కళ్ళజోళ్ళ ఏర్పాటు ద్వారా చాలెంజ్ విసరడం జరిగిందన్నారు. నెల్లూరు జిల్లాలోని మాముడూరులో తొలిసారిగా ఏఐ కళ్ళజోళ్ళు అందించే కార్యక్రమాన్ని కిమ్స్ సంస్థ అచల గ్రూప్ ఏర్పాటు చేయడం శుభ పరిణామం అన్నారు. తొలుత తెలంగాణలోని హైదరాబాదులో ఆనాటి గవర్నర్ చేతుల మీదుగా 100 మందికి కళ్ళజోళ్ళు అందజేయడం జరిగిందని తదుపరి శ్రీకాకుళంలో ఈ సేవా కార్యక్రమం చేపట్టి నేడు నెల్లూరు జిల్లా చేజర్ల మండలం మాముడూరు గ్రామంలో తొలిసారిగా నిర్వహించడంజరిగిందన్నారు. జిల్లా వ్యాప్తంగా ఏఐ బెస్ట్ స్మార్ట్ డిజైన్ గ్లాసులను అందులకు ఇవ్వాలని సంకల్పించి ముందుకు రావడం గొప్ప విషయం అన్నారు. సుమారు జిల్లావ్యాప్తంగా 2746 మంది రిజిస్టర్ అయ్యే ఉన్న అందులో ఉన్నారని ఆయన తెలిపారు. పొలిలేని కృష్ణయ్య సుపరిచితుడని ఆయన సహకారంతో సంఘం బ్రిడ్జిని ఏర్పాటు చేయడం జరిగిందని అంతేకాకుండా వారి సలహాలు సూచనల మేరకు నెల్లూరులో వైద్యశాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రాపూరు నియోజకవర్గము గతంలో ఉండేదని కొన్ని రాజకీయ పరిణామాల నేపథ్యంలో నియోజకవర్గం పునర్ విభజన లో భాగంగా రాపూర్ను తొలగించడం జరిగిందన్నారు. అయినా కూడా ఆత్మకూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా గెలిచి ఆర్థిక మంత్రిగా రావడం జరిగింది అన్నారు. అప్పుడు సంఘం బ్యారేజీ, ప్రభుత్వ వైద్యశాల నెల్లూరులో ఏర్పాటుకు నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. అంచలవారీగా 150 సీట్లతో మెడికల్ కళాశాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సంఘం బ్యారేజ్ ఏర్పాటు ద్వారా చేజర్లకు వెళ్ళుటకు అన్న సులభతరమైందని ఆయనతెలిపారు.శ్రీకాకుళంలో వైద్య కళాశాల తో పాటు వైద్యశాల ఉన్నప్పటికీ నేడు నెల్లూరులో ఈ కార్యక్రమాలు చేపట్టడం గొప్ప విషయం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాలలో విద్యను మరింత ఈ కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ కార్యకర్తలకు మొబైల్ ఫోన్లను అందజేయడం జరుగుతుందని అందులో భాగంగా నేడు ఆత్మకూరు, ఏఎస్ పేట, సంఘం మరియు చేజర్ల మండలాలకు కలిపి 266మందికిమర్రిపాడు ,అనంతసాగరం మండలాలు కలిపి 160 మందికి స్మార్ట్ ఫోన్లు అందజేయనున్నామని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కార్యకర్తలకు స్మార్ట్ ఫోన్లను అందజేశారు.కిమ్స్ ఫౌండేషన్ అండ్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ చైర్మన్ బొల్లినేని కృష్ణయ్య మాట్లాడుతూమహాభారతంలో ధృతరాష్ట్రుడు శ్రీకృష్ణుని విశ్వరూపం చూడాలని శ్రీకృష్ణుని కోరి శ్రీకృష్ణుని విశ్వరూపం చూడడం జరిగిందని తెలిపారు అదేవిధంగా నేడు అందులకు ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ కళ్ళజోళ్ళు అందజేయడం వారు ప్రకృతిని వీక్షించే విధంగా చేయడం గొప్ప విషయం అని తెలిపారు. ఎన్నో సేవలు కార్యక్రమాలు చేపట్టినప్పటికీ ఈరోజు చేపట్టిన కార్యక్రమం చాలా తృప్తిని ఇచ్చిందని తెలిపారు. అదేవిధంగా రానున్న రోజులలో కిమ్స్ ఫౌండేషన్ అచల ఆ గ్రూపు సంయుక్తంగా జిల్లా వ్యాప్తంగా అందులకు కళ్ళజోళ్ళు అందజేయడంతో పాటు క్షేత్రస్థాయిలో వాటి నిర్వహణ పై అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు అచల గ్రూప్ వైస్ ప్రెసిడెంట్ రవితేజ ఏఐ కళ్ళజోళ్ళ పనితీరును నాలుగు విధాలుగా వివరించారు. వస్తువుల్ని గుర్తించడం, ముఖాలను గుర్తించడం, చదవడానికి సహాయకారిగా ఉండడం సురక్షిత ప్రయాణానికి సహాయపడే విధంగా ఏఐ గ్లాసులు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఏఐ కళ్ళజోళ్ళ నిర్వహణపై డెమో నిర్వహించి వివరించారు.ఈ సందర్భంగా నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ బ్లైండ్ సంస్థ నుంచి వెంకటరావు నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ బ్లైండ్ జిల్లా సెక్రెటరీ కోటేశ్వరరావు, విజువల్లీ ఛాలెంజెడ్ అసోసియేషన్ ప్రతినిధి తదితరులు మాట్లాడుతూ ఇటువంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం గొప్ప విషయమని తద్వారా ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ కళ్ళజోళ్ళు అందజేయడం గొప్ప విషయమని వారి సంతోషాన్ని వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు రెవిన్యూ డివిజనల్ అధికారి పావని, ఐ సి డి ఎస్ పి డి హేమ సుజన్, బొల్లినేని కృష్ణయ్య సోదరులు భాస్కరరావు, శ్రీనివాసులు బొల్లినేని ఆసుపత్రి, అచలా గ్రూపు సిబ్బంది అధికారులు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానికి ముందు .విరుపూరు - చేజర్ల రోడ్ నుండి నడిగడ్డ అగ్రహారం వరకు సుమారు 60 లక్షలు రూపాయలుతో ఏర్పాటు చేయనున్న సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికార్యక్రమంలో పాల్గొన్న పాల్గొన్న ఆత్మకూరు రెవెన్యూ డివిజనల్ అధికారి పావ,ని బొల్లినేని కృష్ణయ్య స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటిపై సోలార్ యూనిట్‌ను ఏర్పాటు చేసుకోండి: ఎమ్మెల్యే సోమిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో -నెల్లూరు : సోలార్ విద్యుత్ యూనిట్లపై వెంకటాచలంలో ఆంధ్రా ఎంటర్‌ప్రైజెస్ కంపెనీ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సమావేశంలో సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ప్రధానమంత్రి సూర్యఘర్ యోజనను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి నిర్ణీత మొత్తంలో 10 శాతం చెల్లించి ఇళ్లపై సోలార్ యూనిట్ బిగించుకునే అవకాశం ఉంది 2కేవీకి రూ.60 వేలు, 3 నుంచి 10 కేవీ వరకు రూ.78 వేలు సబ్సిడీ లభిస్తోంది..3 కేవీ యూనిట్ ధర రూ.2.20 లక్షలు అనుకుంటే సబ్సిడీ రూ.78 వేలు లభిస్తుంది..మిగిలిన రూ.1.42 లక్షలు పెట్టాలి..అందులోనూ రూ.1.20 లక్షలు బ్యాంకు రుణం అందుతుంది కేవలం రూ.20 వేలు పెట్టుబడితో ఇళ్లపై 3కేవీ సోలార్ యూనిట్ బిగించుకోవచ్చు ప్రతి నెలా 300 నుంచి 375 యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతుంది ఐదేళ్ల తర్వాత బ్యాంకు లోను తీరిపోవడంతో పాటు ఇంటికి ఉచితంగానే విద్యుత్ లభిస్తుంది 25 ఏళ్ల వరకు యూనిట్ పనిచేస్తుంది సోలార్ విద్యుత్ వినియోగం పెరిగితే బొగ్గుతో ఉత్పత్తి తగ్గి కాలుష్య సమస్య పరిష్కారమవుతుంది ఆంధ్రా ఎంటర్ ప్రైజెస్ కంపెనీ సర్వేపల్లి నియోజక వర్గంలో కార్యాలయం ఏర్పాటు చేసేందుకు కూడా ముందుకొచ్చింది కంపెనీ ప్రతినిధులు ఇక్కడే ఉండి సర్వీసింగ్ కూడా అందిస్తామని చెబుతున్నారు...ప్రజలు ఆలోచించి సోలార్ యూనిట్లు బిగించుకోవాలని కోరుతున్నాను.

అక్రమ లేఅవుట్లు పై చర్యలు

నుడ చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి.

విశాలాంధ్ర- నెల్లూరు: కలువాయి మండలంలో అక్రమంగా ఏర్పాటు చేసిన లేఅవుట్లు పై చర్యలు తప్పవని నూడ చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి తెలిపారు. ఆయన ఆదివారం కలువాయి తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ కృష్ణారెడ్డి తో కలిసి మండలంలోని లేఅవుట్లు పై చర్చించారు. మండలంలో అనధికారికంగా ఏర్పాటు చేసినటువంటి లేఅవుట్ లను గుర్తించాలని, ఎల్ ఆర్ ఎస్ ద్వారా లేఅవుట్లు క్రమబద్ధీకరించుకునేలా చూడాలని,తాసిల్దార్ కృష్ణారెడ్డి, డిప్యూటీ ఎంపీడీవోవరప్రసాద్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి సుధాకర్, సర్వేయర్ కి తెలియజేసారు.బి పి ఎస్ ద్వారా కమర్షియల్ బిల్డింగులు రెగ్యులరైజేషన్ చేసుకోవచ్చని, మర్చి 12 లోపు బిపిఎస్ కు, 23 జనవరి 2026 వరకు గడువు ఉందని ఆయన తెలిపారు.

శివరామకృష్ణను పరామర్శించిన కురుగొండ్ల

విశాలాంధ్ర -రాపూరు : అనారోగ్యంతో బాధపడుతున్న రాపూరు మండలానికి చెందిన సీనియర్ టీడీ పీ నేత నువ్వుల శివరామకృష్ణను వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ ఆదివారం పరామర్శిం చారు. కండలేరు డ్యామ్ లోని శివరామకృష్ణ నివాసానికి వెళ్లిన ఎమ్మెల్యే ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.చెన్నైలో చికిత్స పొందిన అనంతరం శనివారం స్వగ్రామానికి చేరుకున్న శివరా మకృష్ణ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ ఆయన నివాసానికి చేరుకుని యోగక్షేమాలు తెలుసుకున్నారు.పార్టీ కోసం సేవలందిస్తున్న శివరా మకృష్ణ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ, ఆయన ఆరోగ్యం మెరుగుపడే వరకు పార్టీ తరఫున అండగా ఉంటామని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, స్థానిక టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ముఫ్తీ అబ్దుల్ వహాబ్ సాహబ్ మృతితీరని లోటు

: ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు నెల్లూరు జామియా నూరుల్ హుదా అరబిక్ కళాశాల ప్రిన్సిపాల్, ప్రముఖ ఇస్లామిక్ ధార్మిక పండితులు హజ్రత్ మౌలానా ముఫ్తీ అబ్దుల్ వహాబ్ సాహబ్ మరణం నన్ను తీవ్రంగా కలచివేసిందని ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ పేర్కొన్నారు. ఆయన మరణం కేవలం సమాజానికి మాత్రమే కాదని, తనకు వ్యక్తిగతంగా జరిగిన ఎంతో పెద్ద నష్టమని తెలిపారు. ముఫ్తీ అబ్దుల్ వహాబ్ తో తనకు విడదీయరాని ఆత్మీయ అనుబంధం ఉందని, వారు తనకు గురువులు, మార్గదర్శకులుగా ఉంటూ ప్రతి దశలోనూ అండగా నిలిచారని అన్నారు. వారి మరణంతో ఒక కుటుంబ పెద్దను కోల్పోయినట్లుగా భావిస్తున్నాను అని తెలిపారు. వారు స్థాపించిన విద్యా సంస్థలు, చేసిన ధార్మిక సేవలు ఎప్పటికీ చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. అల్లాహ్ వారికి స్వర్గప్రాప్తిని ప్రసాదించాలని, వారి కుటుంబ సభ్యులకు ఈ తీరని బాధను భరించే శక్తిని ఇవ్వాలని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నానని తెలిపారు.

నుడా చైర్మన్‌కు ఆత్మీయ స్వాగతం పలికిన మండల కన్వీనర్

విశాలాంధ్ర-నెల్లూరు: నెల్లూరు అర్బన్ డెవలప్మెంట్ చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి ఆదివారం కలువాయి మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ చల్లా రఘురామి రెడ్డి వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది నుడా చైర్మన్ కోటంరెడ్డి మాట్లాడుతూ కలువాయి మండల డెవలప్మెంట్ కోసం తమ వంతు కృషి చేస్తానని మండలంలో ఒక మంచి పార్కును మరియు సెంటర్ లైటింగుకు మన జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి మండల అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పడం జరిగినది కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు రఘురామి రెడ్డి యువత పాల్గొన్నారు.

అమ్మవారికి బంగారు హారం బహూకరణ

విశాలాంధ్ర-బుచ్చిరెడ్డిపాలెం : బుచ్చిరెడ్డిపాలెం మండలం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా నెల్లూరు వాస్తవ్యులు పోడ్ల రాజేశ్వరి శ్రీ కామాక్షితాయి అమ్మ వారికి 36 గ్రాములు 770 మిల్లీ గ్రాములు బంగారు లక్ష్మీ డాలర్ హారం ను భక్తి తో సమర్పించారు.ఈ సందర్భంగా దేవస్థాన చైర్మన్ తిరుమూరు అశోక్ రెడ్డి,సహాయ కమిషనర్ మరియు కార్యనిర్వహణ అధికారి అర్వభూమి వెంకట శ్రీనివాసులు రెడ్డి మరియు పాలకమండలి సభ్యులు దాత గోత్రనామములతో శ్రీ మల్లికార్జున స్వామి వారికి శ్రీ కామాక్షితాయి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయించి శేష వస్త్రంతో సత్కరించి తీర్థప్రసాదములు అందజేశారు.

పదవ తరగతి టాలెంటి టెస్ట్

విశాలాంధ్ర-కావలి: ఉదయం 9 గంటల నుండి 11 గంటల వరకు విశ్వశాంతి స్కూల్లో నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథిగా రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ నెల్లూరు సుభద్ర దేవి మేడం విచ్చేశారు. ఇంకా ఆర్గనైజర్ ప్రసాద్ సార్ , భాషా సార్ , శ్రీనివాసులు సార్ మాల్యాద్రి సాయి రమేష్ సార్ కళ్యాణ్ సార్ సునీల్ సార్ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు. ఈ టాలెంట్ టెస్ట్ కు మన జిల్లాలో ఉండే 181 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వీరిలో 27 మంది విజేతలకు బహుమతి ప్రధానం చేయబడింది. మొదటి బహుమతి సాయి రిత్విక్ మినర్వ స్కూల్, రెండవ బహుమతి మనస్విని భాష్యం స్కూల్ మరియు మూడో బహుమతి అక్షయ్ రెడ్డి స్కూల్ వారు పొందారు. వీరి ముగ్గురికి సర్వ అమర యాదగిరి గుప్తా, చైతన్య జూనియర్ కాలేజ్ ఓల్డ్ టౌన్ కావలి మరియు ఫణి ట్యూషన్ పాయింట్ వెంగళరావు నగర్ వారు నగదు బహుమతి కూడా ఇచ్చారు

జాతీయ స్థాయి చిత్రలేఖన పోటీలకు మండల విద్యార్థులు

విశాలాంధ్ర -రాపూరు : అమీర్ ఆర్ట్స్ అకాడమీ వారు దేశవ్యాప్తంగా నిర్వహించిన 10 వ ఆల్ ఇండియా చిల్డ్రన్ ఆర్ట్స్ కాంపిటీషన్ 2025 నందు 9మంది జెమ్స్ పాఠశాల విద్యార్థులు గోల్డ్ మెడల్ సాధించారు. ఆదివారం నెల్లూరులోని టౌన్‌హాల్ నందు జరిగిన అవార్డ్ ప్రధానోత్సవ కార్యక్రమంలో గెలుపొందిన రాపూరు జెమ్స్ పాఠశాల విద్యార్థు లు పాల్గొని గోల్డ్ మెడల్ మరియు సర్టిఫికెట్ అందుకోవడం జరిగింది. ఇంతటి విజయాన్ని అందుకున్న జెమ్స్ పాఠశాల చిన్నారులకు జెమ్స్ పాఠశాల యాజమాన్యం వారు అభినందనలు తెలియచేశారు.

సహకార సంఘంలో రైతుల తీసుకున్న
లోన్ పై వడ్డీ మాఫీ చేయాలని ధర్నా

విశాలాంధ్ర-విడవలూరు 2014లో విడవలూరు సహకార సంఘంలో రైతులు తీసుకున్న క్రాఫ్ లోన్ పై వడ్డీ మాఫీ చేయాలని సోమవారం ఉదయం తాసిల్దార్ కార్యాలయం ఉదయం 10 గంటలకు ధర్నా కార్యక్రమంలో అల్లా రెడ్డిపాలెం అనగానే పాడి రైతులు విరివిగా పాల్గొనాలని జిల్లా కౌలు రైతుల సంఘం ప్రధాన కార్యదర్శి తుళ్లూరు గోపాలు ఆదివారం విడవలూరులో తెలిపారు 2014 ఎన్నికల్లో అలాంటి ముఖ్యమంత్రి ప్రస్తుతం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతులు తీసుకున్న అప్పులు చెల్లించే పనిలేదని తాలు మీ ఇంటి పెద్ద కొడుకుగా ఆ బాధ్యత తీసుకుంటారని ఇచ్చిన మాట పరిచారని ప్రస్తుతం వడ్డీ అయినా మాఫీ చేయాలని ఆయన తెలిపారు దృష్టిలో ఉంచుకుని రైతులకు మేలు జరగాలన్న సహకార సంఘాలు బలోపేతం కావాలన్నా కనీసం వడ్డీ మాఫీ చేసి రైతులకు మేలు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం రాజధాని కార్యాలయంలో జరిగే ధర్నాలు రైతుల పెద్ద సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని ఆయన కోరారు.

నేడు మాలకొండ హుండీల లెక్కింపు.

విశాలాంధ్ర-వలేటివారిపాలెం. వలేటివారిపాలెం మండలం మాలకొండ గ్రామం నందు వేంచేసిఉన్న శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహాస్వామి వారి దేవస్థానం నకు భక్తులు సమర్పించిన కానుకలు మరియు మొక్కుబడులు సంబందించిన హుండీలు లెక్కింపు నేడు(29-12-2025)సోమవారం ఉదయం 8:00గంటలకు మాలకొండలో కొండపైన ఉన్న కల్యాణ మండపం నందు హుండీ లు తెరిచి లెక్కించడం జరుగుతుందని ఉప కమీషనర్ మరియు ఆలయకార్యనిర్వాహనాధికారి ఎస్.చంద్రశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ హుండీ లు లెక్కింపు కార్యక్రమం దేవాదాయ ధర్మాదాయ శాఖ వారి అధికారుల పర్యవేక్షణలో భక్తులు, సేవాసమితి మరియు ఇతర అధికారి సమక్షంలో హుండీ లెక్కింపు జరుగుతుందని తెలియజేశారు.

ఉచిత దంత వైద్య శిబిరం

విశాలాంధ్ర-కందుకూరు : కందుకూరు-హెష్విత మల్టీ స్పెషాలిటీ దంత వైద్యశాలవారి ఆధ్వర్యంలో కందుకూరు పట్టణం,కోవూరు రోడ్‌లో సాయిబాబా ఆలయం వద్ద పాఠశాలలో ఉచిత దంత వైద్య శిబిరం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు డాక్టర్ పాలడుగు దేవి నవ్య (ఎం డి ఎస్)%డ%డాక్టర్ గౌతమ్ నెప్పాల (ఎం డి ఎస్)లు పాల్గొని స్థానిక ప్రజలకు,చిన్నారులకు దంత పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేసారు.అనంతరం శిబిరంలోప్రజలకు దంత ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తూ, అవసరమైన చికిత్సలపై సూచనలు తెలియజేశారు.వారు మాట్లాడుతూ వైద్యశిబిరం ద్వారా ప్రజలకు సేవ చేసే అవకాశం వచ్చినందుకు సంతోషంగా ఉందని ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజల నుండి మంచి స్పందన లభించిందని,భవిష్యత్తులో కూడా ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో హాస్పిటల్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

డాక్టరేట్ అందుకున్న డాక్టర్ ఆరీఫా

విశాలాంధ్ర -రాపూరు : రాపూరు స్థానికులు విద్యావంతురాలు, రాష్ట్ర ఎస్టీ, ఎస్సి, బిసి మరియు మైనారాటి యునైటెడ్ ఫోరం జిల్లా అధ్యక్షు రాలు,రాపూరు మేజర్ పంచాయతీ 7 వ వార్డు సభ్యురాలు అయిన సయ్యద్ ఆరీఫాకు అరుదైన గౌర వం లభించింది.నిరంతర ప్రజా సేవ కురాలిగా, సామాజిక సేవలో అత్యుత్తమ ప్రతిభకు గుర్తింపుగా పాండిచ్చేరి లోని హెూటల్ అన్నామలై ఇంటర్నేషనల్ గౌరవం డాక్టరేట్ అందుకున్నారు.

డబ్బు కన్నా గౌరవం ముఖ్యమైనది : డా. బైరి నరేష్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : స్వాభిమాన ఉద్యమానికి వందేళ్ళు నిండిన సందర్భంగా నెల్లూరులో ఎంఎన్ ఎస్ జిల్లా అధ్యక్షులు మురళి క్రిష్ణ అధ్యక్షతన సదస్సు జరిగినది. ఈ సదస్సుకు ప్రముఖ సంఘ సంస్కర్త డాక్టర్ బైరి నరేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డా.బైరి నరేష్ మాట్లాడుతూ డబ్బు కన్నా ఆస్తులకన్నా సమానత్వము స్వయం గౌరవము చాలా ముఖ్యమైనవి అన్నారు. నేటి సమాజం పెరియార్‌ని ఆదర్శంగా తీసుకొవాలి, అర్థంలేని ఆచారాలను మరియు మూఢనమ్మకాలను వదిలిపెట్టాలి అన్నారు. శాస్త్రీయంగా ఆలోచిస్తూ హేతుబద్ధంగా జీవించాలని సూచించారు. పెరియార్ 100 సంవత్సరాల క్రితం స్వయం గౌరవ పోరాటాన్ని ప్రారంభించి ఈ సమాజం ఎదుర్కొనే సమస్యల పైన తిరుగులేని పోరాటం చేశారనిఅన్నారు. పెరియార్ భార్య చెల్లెలు నాగమ్మాల్ కన్నమ్మాల్ కలిసి మద్యపాన నిషేధం కోసం కృషి చేసారు.కులమతాలు తొలగిపోవాలని, అస్పృశ్యత అంటరానితనంనిర్మూలించాలని, బ్రాహ్మణీ ఆధిపత్యం తొలగించి సమానత్వాన్ని స్థాపించాలని పెరియార్ కృషి చేసారు.ప్రజల్లో సామాజిక ఆర్థిక రాజకీయ చైతన్యం కలిగించారు. బుద్ధుడు పూలే పెరియార్ అంబేద్కర్లు సమాజ సంస్కరణ కోసం చేసిన కృషిని సమగ్రంగా వివరించారు. మూఢనమ్మకాలనిర్మూలన సంఘం జాతీయ సమన్వయకర్త గాండ్ల సుజాత టీచర్మాట్లాడుతూ మహిళలకుస్వేచ్ఛసమానత్వాన్ని హక్కులను అందిచి మూఢనమ్మకాల నుండి మహిళలను విముక్తి కలిగించినందుకు రామస్వామికి మహిళలు పెరియార్ అనే బిరుదు ఇచ్చారని గుర్తు చేసారు. మహిళలు అన్ని రంగాల్లో ఎదగాలని కృషి చేసిన పెరియార్ కి ప్రతి మహిళా రుణపడి ఉండాలి అన్నారు. అనంతరం ప్రజా సంఘాల వారు డా. బైర నరేష్ సుజాత లను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంఎస్ఎస్ యూత్ అధ్యక్షులు అచ్యుత్ రాజ్, ఎంఎన్ఎస్ కేంద్ర కమిటి సభ్యురాలు దమ్ము పద్మక్క ఎంఎన్ఎస్,నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్, జిల్లా యూత్ ప్రెసిడెంట్ జగన్నాథం శ్రీకాంత్, రాష్ట్ర కమిటీ సభ్యులు లాము హేమంత్, శేఖర్ వంకాయల, స్థానిక ప్రజాసంఘాల నాయకులు హాజరయ్యారు.

18వ అఖిల భారత మహాసభలను జయప్రదం చేయాలి

విశాలాంధ్ర-తోటపల్లి గూడూరు తోటపల్లి గూడూరు మండలంలోని నరుకూరు సెంటర్లో ఆదివారం సిఐటియు జిల్లా కార్యదర్శి మారు బోయిన రాజా మాట్లాడుతూ 18వ అఖిల భారత మహాసభలను జయప్రదం చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా రాజా మాట్లాడుతూ టి. పి. గూడూర్ మండలంలోని నరుకూరు సెంటర్ నుండి పేడూరు, కృష్ణారెడ్డి పాలెం, ఇసుక పాలెం, తోటపల్లి గూడూరు వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సాంస్కృతిక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. టి. పి.గూడూరు శ్రామిక ఉత్సవ పేరుతో వివిధ కళారూపాలను ప్రదర్శించారు. మహిళల తో కోలాటం, పిల్లలచే కర్ర సాము వంటి కార్యక్రమాలు నిర్వహించారు.

పేదల ఇళ్ళ నిర్మాణంపై చంద్రబాబు కట్టుకథలు: కాకాణి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం జరిగినవిలేకరుల సమావేశంలో మాజీ మంత్రి వైఎస్ఆర్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కాకాని గోవర్ధన రెడ్డి మాట్లాడుతూరాష్ట్రంలో పేదల ఇళ్ల నిర్మాణంలో చంద్రబాబఅసత్య ప్రచారాలు పతాక స్థాయికి చేరాయి- చంద్రబాబు తాను కట్టనటువంటి ఇళ్లను తాను కట్టినట్లు క్రెడిట్ ను తన చేశాడు. నవంబర్ 12వ తేదీన 3లక్షల ఇళ్ల గృహ ప్రవేశాలు అంటూ దండోరా వేసుకున్నాడు. నెల్లూరు జిల్లాలో 19,678 ఇళ్లునిర్మించి,పేదకుటుంబాలకు కేటాయిస్తున్నామని ప్రకటనలు చేశారు. జిల్లాలో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక, ఇళ్ల నిర్మాణం ఎలా సాగిందో, క్షేత్రస్థాయిలోపరిశీలించడంతో పాటు, అధికారుల నుండి వివరాలు సేకరించి'కేస్ స్టడీ" చేపట్టాం.జగన్మోహన్ రెడ్డి హయాంలో కట్టి, పేదలు నివాసం ఉంటున్న ఇళ్లను తెలుగుదేశం నాయకులు తమ ఖాతాలో వేసుకున్న వైనం గమనించాం.నెల్లూరు జిల్లాలో వాస్తవ ఇళ్ల కేటాయింపుపై సమాచార హక్కు చట్టం కింద జూన్ 2024 నుండి నవంబర్ 2025 వరకు చేపట్టిన ఇళ్ల నిర్మాణాలపై, మంజూరైన నిధులపై హౌసింగ్ అధికారుల నుండి సమాచారం సేకరించాం.హౌసింగ్ అధికారులు ఇచ్చిన సమాచారం ప్రకారం అర్బన్ ప్రాంతాలలో 2,838 ఇళ్ల నిర్మాణాలు మంజూరు చేస్తే, 2,824 మొదలుకాలేదు, 14 ఇళ్లు పునాది దశలోనే ఉన్నాయని, నిధులు మంజూరు చేయలేదని తెలియజేశారు.ప్రధానమంత్రి ఆవాస్ యోజన క్రింద గ్రామీణ ప్రాంతాలలో 44 ఇళ్లు మాత్రమే ప్రతిపాదించామని, 23 ఇళ్లు పనులు మొదలు కాలేదు, అందులో 20 ఇళ్లు వివిధ దశలలో ఉన్నాయి, పూర్తి చేసినవి ఒకటి అంటూ 12 లక్షలు మాత్రమే నిధులు విడుదలచేసినట్లుపేర్కొన్నారు జిల్లాలో 19,678 ఇళ్లు పూర్తిచేయడానికి 12లక్షల రూపాయలు ఖర్చు పెట్టామని చంద్రబాబుచెప్పదల్చుకున్నాడు.వాస్తవ పరిస్థితులను అధికారులు ధృవీకరించి, ఇచ్చిన సమాచారం ప్రకారమే మాట్లాడుతున్నాం.జగన్మోహన్ రెడ్డి పేదల కోసం ఇళ్ల నిర్మాణం ఒక యజ్ఞంలా చేశారు.చంద్రబాబు అధికారంలోకి రాగానే ప్రతి ఇంటి నిర్మాణానికి 4 లక్షలు ఇస్తానని ప్రకటించి, తీరా చూస్తే అర్బన్ ప్రాంతాల వారికి 2.5 లక్షలు, గ్రామీణ ప్రాంత పేదలకు 1.8 లక్షలు ఇస్తానని అంటున్నాడు.- జగన్మోహన్ రెడ్డి హయాంలో అర్బన్ అథారిటీ కింద వచ్చే గ్రామాలకు కూడా కూడా ఇళ్లు మంజూరుచేసేవారు.చంద్రబాబు రాగానే మున్సిపాలిటీ కింద వచ్చే ప్రాంతాలని మాత్రమే అర్బన్ ప్రాంతాలుగా పరిగణిస్తామని చెప్పడంతో, జగన్మోహన్ రెడ్డి హయాంలో అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ కింద ఉన్న గ్రామాలకు ఇళ్లు మంజూరు చేయకపోవడంతో పీఎంఏవైకిందఇళ్లనిర్మాణానికి వచ్చే 2.5లక్షల రూపాయలు కూడా గ్రామీణ ప్రాంతాల పేదలకు అందటం లేదు. అమరావతి మీద మోజు తప్ప, పేదల ఇళ్ల నిర్మాణం పై చంద్రబాబుకు ధ్యాస లేదు.- అమరావతిలో 5ఎకరాలలో తన నివాసం రాజమహల్ లాగా కట్టుకోవాలనే ఆలోచన తప్ప, పేదల గూడుపై చంద్రబాబుకు చిత్తశుద్ధి లేదు. ఇళ్లు నిర్మించుకునే ఎస్.టి., ఎస్.సి., బీసీలకు అదనంగా ఆర్థిక సహాయం అందిస్తానని చెప్పిన చంద్రబాబు, ఒక్క రూపాయి ఇవ్వలేదు. చంద్రబాబు ఆలోచన అంతా తన వైఫల్యాన్ని అధికారుల మీద నెపం నెట్టడం కక్ష సాధింపులకు పాల్పడటం తప్ప, పేదల ఇళ్ల నిర్మాణం గురించి ఆలోచన చేయడం లేదు.ప్రతిపక్షంలో ఉన్న జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ప్రజలు ఘనంగా జరుపుకోవడంతో కూటమి నేతలు జీర్ణించుకోలేక పోతున్నారు. కూటమి ప్రభుత్వానికి ప్రజలలో ఆదరణ కరువవ్వడంతో, పోలీసులను ఉపయోగించి నోరు నొక్కే ప్రయత్నం చేస్తున్నారు అని కాకాని గోవర్ధన రెడ్డి ఆరోపించారు.

ప్రాణాపాయం ఉంటే కేసులు పెట్టరా....?

విశాలాంధ్ర -మనుబోలు: తమ నాయకుడిని అంతు చూస్తానని బెదిరిస్తే ప్రాణపాయమని భావించి కేసులు పెడితే తప్పేమిటి అని టిడిపి మండలాధ్యక్షుడు పొన్నూరు రామకృష్ణయ్య ప్రశ్నించారు. ఆదివారం ఆయన కాగితాలపూరు క్రాస్ రోడ్ లోని మామిడి తోటలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఒక వ్యక్తి వల్ల ప్రాణపాయము ఉందని కేసులు పెట్టామని పోలీసులు విచారణ చేశారని ఇందులో తప్పేమిటి అని ఆయన ప్రశ్నించారు. దండించవలసింది పోయి తగాదాలు పెడుతున్నాడని ఆయన ఆరోపించారు. మాకు చేతకాక కాదు మేము ఏమైనా మాట్లాడగలమని కానీ అందుకు మా నాయకుడు ఒప్పుకోడని ఆయన వివరించారు. 2020లో పద్దెనిమిది లక్షల 90వేలు వివిధ పద్దులు కింద బిల్లులు చేసుకున్నారని ఇరిగేషన్ అధికారులు చెప్తేనే మా నాయకుడు ప్రెస్మీట్ నిర్వహించారని ఆయన గుర్తు చేశారు.ఇందులో తప్పు ఏమీ లేదని ఆయన తెలిపారు. అనంతరం కనుపూరు ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ మస్తాన్ నాయుడు మాట్లాడుతూ తనను ఉద్దేశించి కాలువపై అవినీతి చేశాడని సంస్కారం లేని భాషతో మాట్లాడినాడని,తనను కించి పరుస్తూ వ్యక్తిగతంగా దూషించారని అన్నాడు. దీనిని మాజీ ఎమ్మెల్యే ఖండించవలసింది పోయి తగాదా పెడుతున్నారు. ఇలా సంకేతికాలిస్తే రాబోయే రోజుల్లో ఇబ్బంది పడతారని ఆయన అన్నారు.సిబిఐ విచారణ వద్దు అని మీ మీరే పది మంది రైతులను పంపితే వారి సమక్షంలో విచారణ చేస్తామని పార్టీలకు నాయకులకు సంబంధం లేకుండా విచారణ చేస్తామని తప్పు ఎవరిది అయితే వారే భరించాలన్నారు. అనంతరం మాజీ కనుపూరు ప్రాజెక్ట్ చైర్మన్ వెందోటి భాస్కర్ రెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పచ్చిపాలరామిరెడ్డి, తిక్కవరపు శ్రీధర్ రెడ్డి, వెంకు రెడ్డి ,కిరణ్ కుమార్ ,వెడిచర్ల వెంకటరమణారెడ్డి, సాని వెంకటరమణయ్య ,కలికి రమేష్ రెడ్డి, సుధీర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, దాస్య సుమన్, కలికి ప్రసాద్, శ్రీహరి నాయుడు, మురళి నాయుడు, దండు శేఖర్ రెడ్డి, పొన్నూరు అశోక్, రఘురామయ్య, పొట్టేలు ప్రసాద్, కలికి వేణుగోపాల్ రెడ్డి,ఉడతా మస్తానయ్య, రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

వైసిపి నాయకులు సోమిరెడ్డిపై ఆరోపణలను నిరూపించాలి: . పీఏసీఎస్ చైర్మన్

విశాలాంధ్ర - పొదలకూరు: పొదలకూరు లోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇటీవల పత్రికా సమావేశంలో టిడిపి నాయకులు, ఎమ్మెల్యే సోమిరెడ్డి పైన ఆరోపించిన ఆరోపణలను నిరూపించాలని టిడిపి నాయకులు, పిఏసిఎస్ చైర్మన్ తలచీరు మస్తాన్ బాబు డిమాండ్ చేశారు.ఆదివారం స్థానిక టిడిపి కార్యాలయంలో విలేకరుల సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పిఏసిఎస్ చైర్మన్ తలచీరు మస్తాన్ బాబు ,డైరెక్టర్ కోడూరు పెంచల భాస్కర్ రెడ్డి ,తెలుగు యువత అధ్యక్షులు వెన్నపూస రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ టీడీపీ చేపట్టిన ఇరిగేషన్ పనుల్లో అవినీతి అక్రమాలు జరిగాయి అంటూ వైసీపీ నాయకులు, మాజీ ఎమ్మెల్యే కాకాణి చేస్తున్న అసత్యపు ఆరోపణలను నిరూపించాలన్నారు. సోమవారం ఉదయం 11 గంటలకు పొదలకూరు ఇరిగేషన్ కార్యాలయానికి తమ దగ్గర ఉన్న ఆధారాలతో వస్తే, వారు ఏ గ్రామానికి వెళ్లడానికి సిద్ధంగా ఉన్నారో ,ఆ గ్రామానికి తాము మీడియా సమక్షంలో వస్తామని ఎక్కడ అవినీతి జరిగిందో... మీడియా ముందు చూపించాలన్నారు. వారు చేసిన ఆరోపణలకు వారు కట్టుబడి ఉండాలన్నారు. కేవలం ఆరోపణలు చేసి, వెళ్లిపోవడం కాదని అలాగే వైసిపి నాయకులు టిడిపి వారిని చెంచాలు, జీతగాళ్ళని అసభ్య పదజాలంతో... వాళ్ళ నాయకుడు కాకాణి లాగే మాట్లాడటం సరికాదన్నారు. వైసీపీ హయాంలోని అవినీతి అక్రమాలు మండలంలో ఎక్కువగా జరిగాయని, చిట్టేపల్లి తిప్ప వద్ద గ్రావెల్ విచ్చలవిడిగా తోలారని, అక్రమ గ్రావెల్ లో రూ 20 లక్షల రికవరీ ఉన్న వ్యక్తియే వైసీపీ ప్రెస్మీట్లో మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. మండలంలో పూర్వపు తహసీల్దారులు ఇద్దరు, ఒక ఎంఈఓ సస్పెండ్ అయ్యారని అధికారులను ,ఖాకీలను అడ్డదిడ్డంగా వాడిన చరిత్ర వారిదన్నారు .ఇప్పటికైనా అనవసరమైన మాటలు ఆపి అభివృద్ధికి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బొద్దులూరు మల్లిఖార్జున నాయుడు, కే. వెంకటేశ్వర్లు నాయుడు,కలిచేటి ప్రభాకర్ రెడ్డి, అలుపూరు శ్రీనివాసులు, కండే సురేష్ ,పల్లారపు కృష్ణ, కలిచేటి శ్రీనివాసులు రెడ్డి, బడుగు శ్రీనివాసులు ,అక్కెం సుధాకర్ రెడ్డి , రమేష్ ,తదితరులు పాల్గొన్నారు.

మంచి మనసున్న వ్యక్తికి పదవి రావటం హర్షదాయకం

- ఎమ్మెల్యే సోమిరెడ్డి కు ప్రత్యేక ధన్యవాదాలు

విశాలాంధ్ర:-మనుబోలు : మంచి మనసున్న టిడిపి సీనియర్ నాయకులు అమీర్ భాషకి పదవి రావడం హర్షదాయకమని టిడిపి నాయకులన్నారు. మనుబోలు మండలం కాగితాలపూరు క్రాస్ రోడ్ లోని మామిడి తోటలో ఆదివారం మధ్యాహ్నం నిర్వహించారు.టిడిపిలో సీనియర్ నాయకుడుగా ఉంటూ పార్టీకి ఎన్నో సేవలందించాడు. ఆయన సేవలో పార్టీ అధిష్టానం గుర్తించి అక్కంపేట చెందిన అమీర్ భాషా కు తిరుపతి పార్లమెంట్ అధికార ప్రతినిధిగా నియమించారు. ఈ సందర్భంగా టిడిపి మండల అధ్యక్షుడు పొన్నూరు రామకృష్ణయ్య మాట్లాడుతూ అమీర్ భాష ఎన్నికల్లో పార్టీకి ఎంత సేవలందించాలన్నారు. ఆయన చేయాల్సిన సేవలను ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి గుర్తుంచుకుని పదవిని ఇచ్చారన్నారు. దీనితో ఆయనను పలువురు పూలమాలవేసి శాలువా కప్పి అభినందించారు. ఈ సందర్భంగా అమీర్ భాష మాట్లాడుతూ తాను అక్కంపేటలో అందని కలుపుకొని ఏకపక్షంగా టిడిపికే ఓట్లు పడేలా చూస్తున్నారన్నారు. ఇందుకు వేణుగోపాల్ రెడ్డి, కోదండరామిరెడ్డి తనకు సహాయ సహకారాలు అందిస్తున్నారన్నారు. పదవినిచ్చినందుకు సోమిరెడ్డికి రుణపడి ఉంటాను అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పొన్నూరు రామకృష్ణయ్య, కనుపూరు కాలువ కమిటీ చైర్మన్ మస్తాన్ నాయుడు, తిక్కవరపు శ్రీధర్ రెడ్డి, వెంకు రెడ్డి, పచ్చిపాల రామిరెడ్డి, రాయపాటి కిరణ్ కుమార్, వెందోటి భాస్కర్ రెడ్డి, వెడిచర్ల వెంకటరమణారెడ్డి, దశయ్య ,సుమన్, కలికి రమేష్ రెడ్డి, కలికి సుధీర్ రెడ్డి, చల్లగిరి ప్రసాద్, శ్రీహరి నాయుడు, దండు శేఖర్ రెడ్డి, పొన్నూరు అశోక్, రఘురామయ్య, పొట్టేళ్ల ప్రసాద్, కలికి వేణుగోపాల్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

ఆపద అంటే ఆ.. పదా అంటారు

విశాలాంధ్ర-కందుకూరు : ఆదివారం విజయవాడలోని ఆయుష్ ఆస్పటల్ నందు చికిత్స పొందుతున్న ఒక పేషెంట్ కి హార్ట్ సర్జరీ నిమిత్తం అత్యవసరంగా ఏ నెగటివ్ రక్తం అవసరం అని సామాజిక మాధ్యమాలలో తెలుసుకున్న బ్లడ్ డోనర్స్ గ్రూప్ సభ్యుడు ఉలవపాడు కి చెందిన కందుకూరు టౌన్ పోలీస్ స్టేషన్ లో పనిచేసే కానిస్టేబుల్ నల్లగంగుల అనిల్ వెంటనే స్పందించి కందుకూరు నుండి విజయవాడ వెళ్లి రక్త దానం చేశారు.ఈ సందర్భంగా అత్యవసర సమయంలో వెంటనే స్పందించి రక్తదానం చేసిన చేసిన అనిల్ కి పేషెంట్ తరపు బంధువులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా కందుకూరు రెడ్ క్రాస్ సబ్ బ్రాంచ్ చైర్మన్ చన్నా వెంకట రామాంజనేయులు మాట్లాడుతూ తమ యొక్క విలువైన సమయాన్ని వెచ్చించి సుదూర ప్రయాణం చేసి విజయవాడ వెళ్లి రక్తదానం చేసిన కానిస్టేబుల్ అనిల్ యొక్క సేవాభావం అభినందనీయమనీ ప్రశంసించారు.అనిల్ ని ఆదర్శంగా తీసుకొని యువత అందరూ రక్తదానాన్ని అలవాటుగా చేసుకోవాలని కోరారు. రక్తదానం చేయడంలో కందుకూరు పోలీసులు మరియు యువకులు చూపిస్తున్న ఉత్సాహం అభినందనీయమని కొనియాడారు.

ఒకరోజు ముందుగానే
ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ:ఎంపీడీఓ

విశాలాంధ్ర-వలేటివారిపాలెం. నూతన సంవత్సరం సందర్భంగా జనవరి 1వ తేదీన పంపిణీ చేయాల్సిన ఎన్టీ ఆర్ భరోసా పెన్షన్ ఒక రోజు ముందుగానే (31-12-2025)పంపిణీ చేయునున్నట్లు ఎంపీడీఓ వై. శంకరరావు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 31వ తేదీన పెన్షన్ పంపిణీ చేయాలని నిర్ణయించినందున డిసెంబర్ 31వ తేదీన ఉదయం నుంచి పింఛన్లు పెన్షన్ చేయడం జరుగుతుందని అన్నారు.కావున ఈ అవకాశాన్ని మండలంలోని ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లబ్దిదారులు వినియోగించుకోవాలని తెలియజేశారు.

ముస్తాబవుతున్న వైష్ణవాలయాలు

విశాలాంధ్ర-ముత్తుకూరు: ఈనెల 30న ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలోని పలు గ్రామాలలో ఉన్న వైష్ణవాలయాలు ప్రత్యేక అలంకరణలతో ముస్తాబ్ అవుతున్నాయి. కృష్ణపట్నం గ్రామంలోని శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి పర్వదిన సందర్భంగా ఉదయం నుండి సాయంత్రం వరకు ప్రత్యేక పూజలు అర్చనలు జరుగుతాయని ఆలయ చైర్మన్ మామిడాల శ్రీనివాసులు, ఈవో గిరిధర్ లు తెలిపారు. అలాగే ఈపూర్ లోని శ్రీ చెన్నకేశ్వర స్వామి ఆలయంలో కూడా ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ వంశపారంపర్య ట్రస్ట్ ఇసుక బాలకృష్ణారెడ్డి తెలిపారు. ముత్తుకూరులోని చెన్నకేశవ ఆలయంలో కూడా ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు పురోహితులు తెలిపారు. అలాగే మల్లూరు గ్రామంలోని కృష్ణాలయంలో కూడా ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్టు టిడిపి మండల అధ్యక్షులు మల్లికార్జున యాదవ్ తెలిపారు. పొట్టింపాడు గ్రామంలోని శ్రీ సీతారామ ఆలయంలో కూడా ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్టు స్థానిక టిడిపి నాయకులు పార్లపల్లి శ్రీనివాసులురెడ్డి తెలిపారు. అలాగే మండలంలోని గ్రామాలలో ఉన్న వైష్ణవాలయాలలో కూడా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు.

స్వచ్ఛ ప్రచార రథం ప్రారంభం

విశాలాంధ్ర-కావలి: కావలి 40వ వార్డు జెండాచెట్టు ప్రాంతము నుండి స్వచ్ఛ సర్వేక్షన్ %-% 2026 లో భాగముగా స్వచ్ఛ ప్రచార రథము ప్రారంభించి విండ్రో కంపోస్టు మొబైల్ విక్రయ కేంద్రమును శ్రీయుత కావలి నియోజక వర్గ శాసన సభ్యులైన దగుమాటి వెంకట కృష్ణారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమమునకు కావలి పురపాలక సంఘ డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి.సాయిరాం, శానిటరీ ఇన్స్పెక్టర్ యం.డి.బషీర్, మున్సిపల్ సిబ్బంది, వార్డు ప్రజలు, తెలుగుదేశం, బి.జె.పి మరియు జనసేన నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా కాంగ్రెస్ పార్టీ
వ్యవస్థాపక దినోత్సవం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : నెల్లూరు నగరంలోని స్థానిక ఇందిరా భవన్ నందు సీనియర్ కాంగ్రెస్ నాయకుడు షేక్ ఫయాజ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీలో సుదీర్ఘంగా కొనసాగుతున్న నేతలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఫయాజ్ నేతృత్వంలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు పిసిసి మెంబర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు తలారి బాల సుధాకర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, కొవ్వూరు నియోజకవర్గం ఇంచార్జ్ ఏటూరు శ్రీనివాసులు రెడ్డి లను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఫయాజ్ మాట్లాడుతూ సుదీర్ఘంగా కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కొరకు నిరంతరం పోరాడిన నాయకులను సన్మానించుకోవడం సంతోషంగా ఉందని వారు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు సాధించాలని ఆకాంక్షించారు.

ఘనంగా కాంగ్రెస్ పార్టీ
ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర -తిరుపతి : భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించి, 140 సంవత్సరాల పూర్తి చేసుకొని, 141 సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఆదివారం ఉదయం తిరుపతి నగరంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి, వేడుకలు జరుపుకున్నారు. మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఎదురుగా ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ నాయకులు, తేజోవతి, ముని శోభ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు జరిగాయి.ఈ సందర్భంగా మహిళా కాంగ్రెస్ తిరుపతి జిల్లా మాజీ అధ్యక్షురాలు తేజోవతి, ముని శోభలు మీడియాతో మాట్లాడారు. భారతదేశానికి స్వతంత్రాన్ని తీసుకొచ్చి, సమానత్వాన్ని ఇచ్చి, అంటరానితనాన్ని రూపుమాపి, పత్రికా స్వేచ్ఛను ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందన్నారు. దేశ జనాభాలో 85% ఉన్న ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనార్టీలకు రిజర్వేషన్లు ఇచ్చి, తద్వారా పై వర్గాలు ఉన్నత విద్యను అభ్యసించి, నేడు ఉద్యోగాలు చేస్తున్నారని తెలిపారు. దేశంలో మారుమూల గ్రామాల్లో ఆరోగ్య కేంద్రాలు, ప్రాథమిక పాఠశాలలు, రోడ్లు, వీధిలైట్లు, ఇంటింటికి కరెంట్ ఇచ్చిన పార్టీ కాంగ్రెస్సేనని పేర్కొన్నారు. భారత జాతీయ కాంగ్రెస్ పార్టీలో పనిచేయడం తమకు చాలా గర్వకారణంగా ఉందన్నారు. నేడు కేంద్రంలో, రాష్ట్రంలో ఉన్న అధికార ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై కాంగ్రెస్ పార్టీ అలుపెరగని పోరాటం చేస్తోందన్నారు. పార్లమెంటులో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ గారు, కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే గారు, కేంద్ర మాజీ మంత్రి చింతామోహన్ గారి నేతృత్వంలో కాంగ్రెస్ శ్రేణులు ఎక్కడికక్కడ ఉద్యమించి, ప్రజల్లో చైతన్యం తీసుకొస్తున్నట్లు తెలిపారు. రాబోవు రోజుల్లో కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

ఏఐటియుసి జిల్లా మహాసభలు జయప్రదం చేయండి

విశాలాంధ్ర-వేంపల్లి: వచ్చే ఏడాది జనవరి 25 26 27వ తేదీలలో కడప నగరం నందు నిర్వహించనున్న ఏఐటియుసి 12వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రటరీ బాదుల్లా, ఏపీ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బల్లారపు రామాంజనేయులు, అంబేద్కర్ గురుకుల పాఠశాలల యూనియన్ జిల్లా కార్యదర్శి బ్రహ్మం, భవన కార్మిక సంఘం యూనియన్ నాయకులు బాలాజీ, బాబా ఫక్రుద్దీన్, నాగేశ్వరరావు, ట్రిబుల్ ఐటీ సెక్యూరిటీ గార్డ్ యూనియన్ నాయకులు రత్నమయ్య, బాబ్జాన్, మల్లేష్, అంజనప్పలు కోరారు. ఆ మేరకు వారందరూ వేంపల్లి లో ఆదివారం కరపత్రాలను పంపిణీ చేశారు.

మానసిక ఆరోగ్యంపై అవగాహన

విశాలాంధ్ర-పులివెందుల: స్థానిక అహోబిలాపురం జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం సందర్భంగా మానసిక ఆరోగ్యంపై అవగాహనా సదస్సు ఏర్పాటు చేశారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి నాగేంద్రమ్మ ఆధ్వర్యంలో యోగా గురువు వెంకటరామిరెడ్డి యోగాపై అవగాహన కల్పించారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ప్రముఖ సర్జన్ డా.సుకన్య మాట్లాడుతూ బాలికా దశ నుండే మంచి ఆహారపు అలవాట్లతో విద్య లో రాణించాలని, తల్లిదండ్రుల ఆశలకు అనుగుణంగా ఆశయ సాధన లక్ష్యం గా ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. స్త్రీ లకు కలిగే వివిధ రకాల రుగ్మతులు మరియు వాటి నివారణ ఉపాయాలను వాలంటీర్లకు అవగాహన కల్పించారు. స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ బాలికలు, మహిళలు మానసిక ఒత్తిడికి లోను కాకుండా చదువుతో పాటు ఆట పాటలలో రాణించి, శారీరకంగాను, మానసికంగాను దృఢంగా ఉండాలని తద్వారా ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని పేర్కొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

మాధవి హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ ఎం.లక్ష్మీకాంత్ రెడ్డి

విశాలాంధ్ర - పీలేరు : పీలేరు పట్టణం మల్లెల వారి వీధిలో ఉండే మాధవి హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో పీలేరు మండలం తలపలలో ఆదివారం ఉచిత వైద్య శిబిరంలో నిర్వహించినట్లు మాధవి హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ ఎం.లక్ష్మీకాంత్ రెడ్డి పేర్కొన్నారు ఈ ఉచిత వైద్య శిబిరంలో దాదాపు 100 మందికి పైగా చికిత్సలు చేయించుకున్నారని తెలిపారు మాధవి హాస్పిటల్ డాక్టర్ ఎ.మాధవి ఏంఎస్, ఓబిజి, ఎఫ్ఆర్ఎం వారు స్వయాన చికిత్సలు చేయించి ఉచిత మందులను పంపిణీ చేశారని తెలిపారు. ఇందులో ముఖ్య విశేషం ఏమంటే ఎంతోమంది దంపతులు అవగాహన లోపం వల్ల వారికి తెలియని చిన్నచిన్న అనారోగ్య కారణాలతో సుదూర ప్రాంతాలకు వెళ్లి వైద్యం చేయించుకునే సౌకర్యం లేక సంతానం పొందలేక ఎన్నో ఆటుపోట్లకు గురవుతున్న సందర్భంలో మాధవి హాస్పిటల్ వారు ప్రముఖ వైద్యులు మాధవి ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఈ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ ఉచిత వైద్య శిబిరం నందు పిల్లలు లేని దంపతులకు, గర్భాశయ సమస్యలు ఎక్కువగా రక్తస్రావం తెల్లబట్ట ఇరుకులర్ పిరియడ్స్ అండాశయంలో గడ్డలు ట్యూబ్స్‌లో సమస్యలకు ఉచితంగా చూసామని తెలిపారు. పీలేరు పరిసర ప్రాంతాల వారు వచ్చి ఈ శిబిరంలో పాల్గొని ఉచిత చికిత్సతో పాటు ఉచిత మందులు పొందాలని తెలిపారు. అదే విధంగా తమ ఆసుపత్రిలో మొట్టమొదటిసారిగా అత్యాధునిక అందుబాటులో ఐయూఐ ల్యాబ్ సౌకర్యం కలదని ఈ అవకాశాన్ని పీలేరు పట్టణ నియోజకవర్గ పరిధిలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఆయన కోరారు.

ప్రతి మనిషికి కేలండర్ ఎంతో అవసరం

విశాలాంధ్ర కేలండర్ ఆవిష్కరణలో తులసిరెడ్డి వెల్లడి

విశాలాంధ్ర-వేంపల్లి: ప్రతి మనిషికి కేలండర్ ఎంతో అవసరమని మాజీ రాజ్యసభ సభ్యులు తులసిరెడ్డి పేర్కొన్నారు. వేంపల్లిలో ఆదివారం 2026 విశాలాంధ్ర నూతన సంవత్సర కేలండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేలండర్ ఆధారంగానే వారి దైనందిన కార్యక్రమాలను తెలుసుకునేందుకు వీలుంటుందన్నారు. కార్యక్రమంలో విలేకరి అమర్‌నాథ్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ సుబ్రమణ్యం, వేంపల్లి మండల శాఖ అధ్యక్షులు బీగాల రామకృష్ణ, చక్రాయిపేట మండల శాఖ అధ్యక్షుడు రామాంజనేయరెడ్డి,గండి క్షేత్రం మాజీ చైర్మన్ ఎస్వీ రమణ,,సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఉత్తన్న, తోపిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, బండారు వెంకటేశు, రవి, బద్రి రాఘవయ్య,వేమయ్య, నామా వినయ్ తదితరులు పాల్గొన్నారు.

మానవత సేవలు ప్రశంసనీయం

విశాలాంధ్ర- పీలేరు :పీలేరు మానవత చేస్తున్న సామాజిక సాంఘిక సేవలు ప్రశంసనీయమని పీలేరు రౌద్రాల అంకాలమ్మ ఆలయ అధ్యక్షులు రామకృష్ణా రెడ్డి తెలిపారు. మానవత నెలవారి సమీక్ష సమావేశం కార్యదర్శి శెట్టి సుబ్రహ్మణ్యం అధ్యక్షతన చైర్మన్ వి.రామచంద్ర ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ మానవత చేస్తున్న ఫ్రీజర్ బాక్స్ వితరణ, శాంతిరథం వితరణ, బీదలకు, రోగగ్రస్థులకు ఆర్థిక సహాయం, వృద్ధులకు దుప్పట్లు పంపిణీ వివిధ సేవా కార్యక్రమాలు ప్రసంసనీయంగా ఉన్నాయని, అవి మరింత విస్తృతం చేయాల్సిన అవసరం ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి తన వంతు సహాయ సహకారాలు అందించగలరని కూడా తెలియజేశారు. ఈ కార్యక్రమానికి మరో ముఖ్య అతిథి డి.వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ మానవత చేస్తున్న సేవలో ముఖ్యంగా సిమెంట్ బెంచీలు ఏర్పాటు చాలా మంచి కార్యక్రమం అని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి కో చైర్మన్ కృష్ణమూర్తి, కోశాధికారి జగన్మోహన్, డైరెక్టర్ పోతంశెట్టి రమేష్, కన్వీనర్ యర్రంశెట్టి వెంకటరమణ, సభ్యులు ఎం.నాగరాజ, వై.వెంకటరమణ రెడ్డి, జివి రమణ, సి. రామమూర్తి, ఆర్.విజయ మహేష్, పోస్ట్ జీవి రమణ తదితరులు పాల్గొన్నారు. అనంతరం అల్పాహారం పంపిణీ జరిగినది. పీలేరు పట్టణంలో మానవతా సిమెంట్ బెంచీల పంపిణీ సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందున్న పీలేరు మానవత సంస్థ పీలేరు పట్టణంలో రెండవ విడతగా 54000/- విలువచేసే 15 సిమెంట్ బల్లలు(బెంచీలు)లను ఏర్పాటు చేసినట్లు చైర్మన్ డాక్టర్ వి.రామచంద్ర తెలియజేశారు.తిరుపతి రోడ్‌లోని ఆంజనేయస్వామి గుడి, బండ్లబంకలోని రామాలయం, ప్రభుత్వ ఆసుపత్రి, శ్రీనాథపురంలోని మహమ్మదీయ స్మశానం, గాడ్లపల్లి, కోటిగారిపల్లి,రామాలయాలలో మదనపల్లి రోడ్లోని చెన్న కేశవస్వామి గుడి వద్ద పంపిణీ చేయడం జరిగిందని తెలియజేశారు. వీరిలో బివి సురేష్ 2, పోతిరెడ్డి శ్రీనివాసరెడ్డి 1, వి.రామచంద్ర 2, ఆర్.నాగారత్నమ్మ 1 (మొత్తం 6) బెంచీలు వితరణగా అందజేశారు.

మాజీ సీఎం నల్లారి కిరణ్ హైదరాబాద్ పర్యటన వాయిదా

విశాలాంధ్ర - పీలేరు : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ఆదివారం హైదరాబాద్ వెల్లవలసి ఉంది. అయితే అనివార్య కారణాల వలన నేడు వాయిదా పడింది. కావున సోమవారం మధ్యాహ్నం 3గంటల వరకు కలికిరి బీజేపీ కార్యాలయంలో కార్యకర్తలకు మాజీ సీఎం నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి అందుబాటులో ఉంటారు. అనంతరం సోమవారం రేణిగుంట విమానాశ్రయం నుంచి బయలుదేరి హైదరాబాద్ వెళ్లనున్నారని ఆయన వ్యక్తిగత పిఏ.క్రిష్టప్ప తెలిపారు.

'పల్లె' కు -చల్లని గాలి

- పల్లెవెలుగు బస్సులలో ఏయిర్ కండిషన్ - దశలవారీగా నడిపే ప్రయత్నం
- తొలివిడత 1450 బస్సులను నడిపే యోచన - వచ్చే ఏడాది నుంచి అమలుకు శ్రీకారం

విశాలాంధ్ర-పులివెందుల: వచ్చే ఏడాది నుంచి పల్లె ప్రాంతాలకు చల్లని గాలి వీయనుంది. ఈ ప్రక్రియ దశలవారీగా నడిపేందుకు ప్రభుత్వం ప్రయత్నం సాగిస్తోంది. తొలివిడత రాష్ట్రవ్యాప్తంగా 1450 పల్లె వెలుగు బస్సులను నడపాలని ప్రభుత్వం యోచిస్తుంది. ఈ ప్రక్రియ మరి ఎంతో దూరం లేదు. వచ్చే ఏడాది నుంచి అమలుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. పల్లె వెలుగు బస్సులలో కొన్ని వాటిని ఈవీ ఏసి (ఎలక్ట్రానిక్ వెహికల్ ఎయిర్ కండిషన్) బస్సులుగా మార్చేందుకు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రజాపక్ష పాలనకు మరో బలమైన ముద్ర గ్రామీణ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే లక్ష్యంగా ప్రభుత్వం మరో అడుగు వేసింది. ఇప్పటివరకు పట్టణాలకే పరిమితమైన ఎయిర్‌కండిషన్డ్ బస్సు సేవలను ఇకపై 'పల్లె వెలుగులు' పరిధిలోకి తీసుకొస్తూ, గ్రామీణ రవాణా వ్యవస్థకు కొత్త ఊపిరి పోసింది. ఇది కేవలం రవాణా నిర్ణయం మాత్రమే కాదు. పల్లె ప్రజల పట్ల ప్రభుత్వానికి ఉన్న బాధ్యతాభావానికి నిదర్శనం.గ్రామీణ ప్రాంతాలంటేనే అసౌకర్యాలు, ఎండచలి తట్టుకుంటూ ప్రయాణం చేయాల్సిందే అన్న భావనకు ఈ నిర్ణయం గట్టి సమాధానం చెబుతోంది. పల్లె ప్రజలూ పట్టణ ప్రజలతో సమానంగా నాణ్యమైన సౌకర్యాలకు అర్హులేనన్న ప్రభుత్వ దృక్పథం ఈ విధానంలో స్పష్టంగా కనిపిస్తోంది.ఏసి బస్సు సేవలను హడావుడిగా కాకుండా, ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉన్న గ్రామీణ మార్గాల్లో ముందుగా ప్రారంభించి, అనంతరం ఇతర ప్రాంతాలకు విస్తరించాలన్న నిర్ణయం ప్రభుత్వ పాలనా పరిపక్వతను ప్రతిబింబిస్తోంది. ప్రజల అవసరాలను గమనిస్తూ, అనుభవాల ఆధారంగా ముందుకెళ్లాలన్న ఆలోచన ప్రశంసనీయం.

సౌకర్యాలు భద్రతకు ప్రాధాన్యం

ఈ ఏసి బస్సుల్లో సౌకర్యవంతమైన సీట్లు, ఎయిర్‌కండిషనింగ్, మెరుగైన భద్రతా చర్యలు, పరిశుభ్రతకు పెద్దపీట వేయనున్నారు. మహిళలు, వృద్ధులు, చిన్నారులు సైతం ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రయాణించేలా బస్సులను రూపకల్పన చేయడం ప్రభుత్వ సామాజిక బాధ్యతను చాటుతోంది. ప్రయాణికులకు ప్రత్యక్ష లాభం ఈ నిర్ణయంతో వేసవిలో మండే ఎండలు, చలికాలంలో తీవ్ర చలి నుంచి ఉపశమనం లభించనుంది. రైతులు, కూలీలు, విద్యార్థులు, ఉద్యోగులు ఇకపై అలసటలేని ప్రయాణాన్ని అనుభవించగలుగుతారు. విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలకు చేరువ పెరిగి, పల్లె పట్టణ అంతరం తగ్గే అవకాశాలు మెరుగుపడతాయి. పర్యావరణ పరిరక్షణకూ ఈ చర్య తోడ్పడనుంది. మొత్తంగా చూస్తే, పల్లె వెలుగుల్లో ఏసి బస్సుల ప్రవేశం ప్రజాపక్ష పాలనకు మరో బలమైన ముద్ర. పల్లెకు గౌరవం ఇస్తూ, గ్రామీణ ప్రజల జీవితాల్లో నిజమైన మార్పుకు బాటలు వేసే ఈ నిర్ణయం భవిష్యత్తులో ఆదర్శంగా నిలవనుంది.

చార్జీలు పెరుగుతాయా..?

పల్లె వెలుగుల్లో ఏసీ బస్సులు అంటే సహజంగానే "చార్జీలు పెరుగుతాయేమో" అన్న సందేహం ప్రయాణికుల్లో నెలకొంది. అయితే ప్రభుత్వం తీసుకున్న విధాన నిర్ణయాల ప్రకారం సామాన్య ప్రయాణికులపై అదనపు భారం పడకుండా చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు స్పష్టం చేస్తున్నారు. చార్జీల విషయంలో స్పష్టత గ్రామీణ ప్రజల అవసరాలనే కేంద్రంగా చేసుకుని ఈ ఏసీ బస్సులను ప్రవేశపెడుతున్న నేపథ్యంలో, చార్జీలను కూడా అందుబాటులోనే ఉంచాలన్నదే ప్రభుత్వ ఆలోచన. పట్టణ లగ్జరీ ఏసీ బస్సుల తరహాలో అధిక చార్జీలు వసూలు చేసే ఉద్దేశం లేదని, సాధారణ ప్రజలు కూడా వినియోగించుకునేలా ధరలను నిర్ణయించనున్నట్లు సమాచారం. మహిళలకు ఉచిత ప్రయాణం ఎలాంటి మార్పు లేదు. ముఖ్యంగా మహిళా ప్రయాణికుల విషయంలో ప్రభుత్వం ఎలాంటి రాజీ పడ లేదు. ఇప్పటికే అమలులో ఉన్న మహిళలకు ఉచిత ప్రయాణ పథకం ఈ ఏసీ బస్సులకూ యథావిధిగా వర్తిస్తుందని అధికారులు స్పష్టం చేస్తున్నారు. అంటే ఏసీ బస్సు అయినా, సాధారణ బస్సు అయినా మహిళలకు ఉచిత ప్రయాణంలో ఎలాంటి మార్పు ఉండదు. ప్రభుత్వ ఉద్దేశం ఇదే ఏసీ బస్సుల పేరుతో ప్రజలపై భారం మోపడం కాదు. గ్రామీణ ప్రజలకు గౌరవప్రదమైన, సౌకర్యవంతమైన ప్రయాణం అందించడమే ప్రభుత్వ లక్ష్యం. అందుకే చార్జీల విషయంలో సమతుల్యత పాటిస్తూ, సంక్షేమ పథకాలకు భంగం కలగకుండా ముందుకెళ్తున్నట్లు తెలుస్తోంది.

కనీస వేతనాలు అమలు చేయాలి

ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు

విశాలాంధ్ర-కడప రూరల్ : ఆశాల సమస్యలపై పోరాటాలు అనేక మంది అధికారులకు, అధికార పార్టీ మంత్రులకు ఇచ్చిన వినతుల సందర్భంగా అధికారులు, మంత్రులు అంగీకరించిన ఆశాలకు సంబంధించిన అన్ని అంశాలపై జీవోలు విడుదల చేయాలని ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా జనరల్ బాడీ సమావేశం డిమాండ్ చేసింది. ఆదివారం స్థానిక ఏఐటియుసిఆఫీసులో యూనియన్ జిల్లా అధ్యక్షులు యు. మరియమ్మ అధ్యక్షతన నిర్వహించిన ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) జిల్లా జనరల్ బాడీ సమావేశంలో జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుండి ఆశా కార్యకర్తలు హాజరయ్యారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిలుగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు మరియు ఏపీ జిల్లా గౌరవ అధ్యక్షులు గుంటి వేణుగోపాల్, జిల్లా మహిళా ఫోరం జిల్లా కన్వీనర్ యన్. విజయలక్ష్మి పాల్గొని మాట్లాడుతూ స్కీమ్ వర్కర్లైన ఆశా కార్మికుల సమస్యల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్న అన్నారు. కనీస వేతనం 26వేలు చెల్లించాలని, భేటీ బచావో- బేటి పడావో నినాదాలు ఇస్తున్న ప్రధాని నరేంద్ర మోడీకి ఆశా వర్కర్ల సమస్యలు పట్టవా అని ప్రశ్నించారు. జనరల్ బాడీ సమావేశంలో తీర్మానాలను ప్రవేశపెట్టి ఏకగ్రీవంగా ఆమోదించటం జరిగినది. కనీస వేతనం 26 వేలు చెల్లించాలని, కార్మికులకు నష్టం చేకూర్చేలా కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తీసుకు వచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, కార్మిక చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని, ఆశావర్కర్లకు జాతీయ సెలవులు, పండగ, వారాంతపు సెలవులు, క్యాజువల్ సెలవులు, మెడికల్ లీవులు ఇవ్వాలని,రాజకీయ నాయకుల జోక్యాన్ని తొలగించాలని, ఆశా వర్కర్లు సర్వీస్ లో మరణిస్తే 10 లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, దహన సంస్కారాలకు 20 వేలను ప్రభుత్వం ఇవ్వాలని, ఖాళీగా ఉన్నఆశా వర్కర్ల పోస్టులను భర్తీ చేసి పనివారం తగ్గించాలని, ఏఎన్ఎం, జీఎన్ఎం వంటి పర్మనెంట్ పోస్టుల నియామకాలలో శిక్షణ పొందిన ఆశా కార్యకర్తలకు ప్రాధాన్యత కల్పించాలని తీర్మానించారు. ఈ జనరల్ బాడీ సమావేశంలో యూనియన్ జిల్లా నాయకులు శాంతమ్మ, లక్ష్మీ నరసమ్మ , వరలక్ష్మి, శోభారాణి, సరళ, పివి రమణమ్మ, ధోవతి, మున్ని, అమ్ములు, అనిత ఆశా వర్కర్స్ పాల్గొన్నారు.

పలు వివాహ వేడుకల్లో పిసిసి జనరల్ సెక్రెటరీ అల్లాబకష్

డిసెంబర్ 28న జరిగిన పెళ్లిలన్ని చరిత్రపుటల్లో నిలిచిపోతాయి

విశాలాంధ్ర - రాయచోటి :అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటి పట్టణంలో జరిగిన వివాహ వేడుకల్లో డిసిసి మాజీ అధ్యక్షుడు, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రెటరీ షేక్ అల్లాబకష్ (సీఎల్పీ) పాల్గొన్నారు. పట్టణ ప్రముఖ వ్యాపారి హబీబుల్లా కుమారుడు ప్రముఖ డాక్టర్ షేక్ మహమ్మద్ అబ్బాస్ మరియు మహబూబ్ ఖాన్ కుమారుడు బాబ్జాన్ ఖాన్ వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అల్లాబకష్ మాట్లాడుతూ భారత దేశంలో డిసెంబర్ 28 న జరిగిన వివాహ వేడుకలన్నీ చరిత్ర పుటల్లో సువర్ణ అక్షరాలతో లిఖించబడుతుందని అన్నారు.ఎందుకంటే..జాతి పిత మహాత్మా గాంధీ, బిఆర్ అంబేద్కర్ లాంటి వారెందరో శ్రమించిన భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం కనుక డిసెంబర్ 28 న జరిగ పెళ్లిలన్ని చరిత్ర పుటల్లో సువర్ణ అక్షరాలతో నిలిచిపోతాయన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు

నెమ్మదిగా వెళ్ళండి గమ్యాన్ని చేరండి

విశాలాంధ్ర-రామాపురం : కర్నూలు - చిత్తూరు 40వ జాతీయ రహదారిలోని రామాపురం మండల పరిధిలోని గ్రామ సరిహద్దు ప్రాంతాల్లో ప్రమాదాలు జరగకుండా హెచ్చరిక బోర్డులను బోర్డులను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ కడప -జాతీయ రహదారిలోని రామాపురం మండల పరిధిలో వాహనాలు ప్రమాదాలకు గురవుతున్నారని ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు. ఈ ప్రమాదల వల్ల కొన్ని కుటుంబాలు రోడ్డు పాలు అవుతున్నారని ఆయన. ముందు జాగ్రత్తలుగా గ్రామ సరిహద్దులలో హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వాహనదారులు ప్రతి ఒక్కరు వాహనాల వేగాన్ని తగ్గించి వాహనాలు నడపాలన్నారు. ప్రతి వాహనదానికి పర్మిట్లు హెల్మెట్.కచ్చితంగా ఉండాలని తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడిపితే వారిపై చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. సైకిల్ మోటార్ వాహన దారులు ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి వాహనాలను నడపాలని ఆయన తెలిపారు.

ప్రాజెక్టుకు చేరుకున్న హెచ్ఎన్ఎస్ఎస్ జలాలు

విశాలాంధ్ర-రామాపురం: హెచ్ ఎన్ ఎస్ ఎస్ కాలవ నుంచి కృష్ణా జలాలు మంత్రిమండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రత్యేక చొరవతో హంద్రీనీవా సుజల స్రవంతి కాలవ ద్వారా వెలుగల్లు జలాశయానికి ఆదివారం నీరు చేరాయిని రామపురం మండలం చిట్లూరు గ్రామం టిడిపి యువ నాయకుడు చెన్నకేశవరెడ్డి తెలిపారు . ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నియోజకవర్గం పూర్తిగా కరువు ప్రాంతం కావడంతో వెలిగల్లు ప్రాజెక్టుకు నదులు అనుసంధాన పనులు పూర్తి చేసి నీళ్లు పొలాలకు పారించే ఉద్దేశంతో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లడంతో నీటి పారుదల శాఖ అధికారులు సత్యసాయి జిల్లా నుంచి ప్రధానకారుల ద్వారా స్వల్ప అడ్డంకులు తొలగించుకుంటూ నేడు ఆదివారం ప్రయోగాత్మకంగా వెలిగల్లు ప్రాజెక్టులోకి హంద్రీనీవా సుజల స్రవంతి కాలువల ద్వారా నీటిని మళ్ళించారు. ఇప్పటికే రామాపురం లక్కిరెడ్డిపల్లి మండలాలలో చెరువుల్లోకి నీళ్లు వచ్చి మరవలు పోతున్నాయని రైతులు వరి నాట్లు నాటుకుంటున్నారని నియోజకవర్గ ప్రజలు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గం ప్రజలకు మంత్రి చేసిన భగీరథ ప్రయత్నం నేటికీ రూపం దాల్చింది భవిష్యత్తులో బీడు భూములు పచ్చదనంతో నిండితాయని నియోజకవర్గ ప్రజలు ఆనందంగా ఉన్నారని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

దుద్దుకూరు వారి వివాహ మహోత్సవములో

ఎంపీ అవినాష్ రెడ్డి, ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధా

విశాలాంధ్ర -అట్లూరు: బద్వేల్ మున్సిపాలిటీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 17వ వార్డు కౌన్సిలర్ దుద్దుకూరు సత్యనారాయణ, దుద్దుకూరు చంద్రకళ గార్ల కనిష్ఠ పుత్రిక కీర్తిశేషులు రాజకీయ కురువృద్ధుడు ఇరువురి రామయ్య మనవరాలు సోని వెంకట సాయి చందన్ తేజ వివాహ రిసెప్షన్ వేడుకలు ఆదివారం బద్వేల్ పట్టణం బయనపల్లి బొజ్జి రెడ్డి కళ్యాణ మండపం లో రాజకీయ నాయకులతోపాటు స్నేహితులు బంధువులు శ్రేయోభిలాషుల తో పాటు ఈ శుభకార్యానికి కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి , ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి , ఎమ్మెల్యే డాక్టర్ సుధమ్మ లు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపి వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో, సమృద్ధిగా సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన వధూవరుల ను ఆశీర్వదించారు.

మానవత సంస్థకు తోడ్పాటునందిస్తాం

: గ్రంథాలయ సంస్థ చైర్మన్ భాను ప్రకాష్

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల మానవత స్వచ్ఛంద సేవా సంస్థకు తన వంతు తోడ్పాటు నందిస్తామని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భాను ప్రకాష్ అన్నారు. పులివెందులలో ఆదివారం మానవతా సంస్థ అధ్యక్షులు జి చంద్రశేఖర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా విచ్చేసిను ఆయన మాట్లాడుతూ విద్యాధరి సంస్థల పేరుతోనే తాను ఎదిగినట్లుగా తాను మానవతా సంస్థ అభివృద్ధికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని,భాను ప్రకాష్ తో పాటు జిల్లా కౌన్సిల్ సభ్యులు చవ్వా కృష్ణారెడ్డి తెలిపారు. జిల్లా సమావేశాలకు కానీ, ఇతర మానవతా కార్యక్రమాలకు తన వాహనమును సమ కూ రుస్తానని తెలిపారు. గౌరవ అతిథి రిటైర్డ్ ఎంఈఓ డి సదాశివరెడ్డి, సంస్థ చైర్మన్ డివి కొండారెడ్డి, కౌన్సిల్ సభ్యులు చవ్వా కృష్ణారెడ్డి, అధ్యక్ష కార్యదర్శులు జి చంద్రశేఖర్ రెడ్డి, ఎం.వి శేషయ్య మానవతా సంస్థ కార్యక్రమాలను వివరించారు. అంద యువకునికి ఆర్థిక సహాయం పులివెందల మానవతా సంస్థ అనిల్ అనే అంద యువకునికి వైద్య నిమిత్తమై రూ 5వేల ఆర్థిక సహాయం చెక్కును అందించారు. కౌన్సిల్ సభ్యులు చెవ్వా కృష్ణారెడ్డి వ్యక్తిగతంగా వెయ్యి రూపాయలు అందజేశారు. మానవత సమావేశంలో మానవతా సభ్యులు రాఘవరెడ్డి, లక్ష్మీ నారాయణ, రాజేశ్వర్ రెడ్డి తదితరులు ప్రసంగించారు.

జిల్లాగా రాయచోటనే కొనసాగించాలి

విశాలాంధ్ర- రామాపురం: అన్నమయ్య జిల్లా కేంద్రంగా రాయచోటినే కొనసాగించాలని పి ఎస్ టి యు రాష్ట్ర మైనార్టీ నాయకుడు ముజావూరు లక్ తెలిపారు. ఆదివారం మండలంలోని నీలకంఠ రావు పేట లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా జిల్లా రాయచోటినే కొనసాగించాలని ఆయన తెలిపారు జిల్లా మారిస్తే ప్రజలు. ఉద్యోగులు. దుకాణ దారులు ఇబ్బంది పడవలసి వస్తుందని అయన తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని మండలాలలో ర్యాలీలు కొనసాగిస్తామని ఆయన తెలిపారు. రాయచోటి అన్నమయ్య జిల్లా కేంద్రంగా ప్రకటించకపోతే ఆందోళన కార్యక్రమాలు చేపడతారని ఆయన అన్నారు. ఈ ర్యాలీలో జమీల్. అలీ ఖాన్. అహ్మద్. అన్వర్.సమీర్ ఖాన్. యూన్స్.సలావుద్దీన్.సర్దార్. పాల్గొన్నారు.

వచ్చే ఏడాదిలోనూ విజయాలే

టిడిపి ఇన్‌చార్జి బిటెక్ రవి

విశాలాంధ్ర-పులివెందుల: వచ్చే ఏడాదిలోను అన్ని విజయాలే సాధిస్తామని టిడిపి ఇన్‌చార్జి బిటెక్ రవి ధీమా వ్యక్తం చేశారు. స్థానిక టిడిపి కార్యాలయంలో 2025 సంవత్సరంలో సాధించిన విజయాలను ఆదివారం ఆయన విలేకరులకు వెల్లడించారు. బీటెక్ రవి మాట్లాడుతూ 2025 వ సంవత్సరం తమకు సంతృప్తి నిచ్చిందన్నారు. సాగునీటి ఎన్నికలలో 32 కు 32 మంది అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం తమ అదృష్టం అన్నారు. అలాగే తుంగభద్ర హెచ్ ఎల్ సి చైర్మన్గా మారెడ్డి జోగిరెడ్డి ఎన్నికయ్యారన్నారు. అదేవిధంగా పులివెందుల జడ్పిటిసి ఉప ఎన్నికల్లో విజయం సాధించామన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ఎర్రబెల్లి చెరువును కృష్ణాజలాలు నింపామన్నారు. అలాగే వేముల మండలం కేకే కొట్టాల సమీపంలోని టైలింగ్ పాండ్ కు సంబంధించి భూములను తీసుకునేలా యురేనియం అధికారులను ఒప్పించామన్నారు. అరటి రైతులకు కూడా టన్ను దర 20 వేలకు పైగా పలుకుతుందన్నారు. పులివెందుల నుంచి ఇరువురు ముఖ్యమంత్రులుగా పనిచేసినా మంచినీటి సమస్య ఉందని వాళ్లే ఫిర్యాదు చేయడం సిగ్గుచేటన్నారు. తాను ప్రకటన ఇవ్వగానే ఆ సమస్య పైన వాళ్లు స్పందిస్తారన్నారు. పట్టణంలో విగ్రహాలు పెట్టడం తొలగించడం కోసం కోట్లాది రూపాయలు వృధా చేశారని ఆరోపించారు. పులివెందుల ప్రాంతం అభివృద్ధి తమ ధ్యేయమని బిటిఎక్ రవి వెల్లడించారు. విలేకరుల సమావేంలో మార్కెట్‌యార్డు కమిటీ చైర్మన్ గడ్డం అమర్‌నాథ్‌యాదవ్, టిడిపి నేత దేవిరెడ్డి సంజీవరెడ్డిలు పాల్గొన్నారు.

పురాణాలు సంస్కృతికి నిలయాలు

: పీఠాధిపతి కమలానంద భారతి స్వామి

విశాలాంధ్ర-పులివెందుల:: రామాయణం, మహాభారతం, భాగవతం వంటి పురాణాలు భారతీయ హైందవ సంస్కృతికి నిలయాలని గన్నవరం భువనేశ్వరి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ కమలానంద భారతి స్వామి పేర్కొన్నారు. పులివెందుల పట్టణ పరిధిలోని వాసవి కళ్యాణ మండపంలో ఆదివారం నిర్వహించిన హిందూ సమ్మేళనం కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ సేవలో హిందువులు ఉండాలన్నారు. అలాగే దేవాలయాల ఐక్యతను చాటి చెప్పాలన్నారు. సనాతన ధర్మాన్ని పరిరక్షించుకునేందుకు ప్రతి హిందువు చైతన్యవంతం కావాలని ఆయన పిలుపునిచ్చారు.

రాష్ట్ర హ్యూమన్ రైట్స్ డిఫెన్స్ కౌన్సిల్ జనరల్ సెక్రెటరీగా మోడెం మదన్ మోహన్

విశాలాంధ్ర - రాయచోటి : అన్నమయ్య జిల్లా పరిధిలోని వీరబల్లి మండలానికి చెందిన మోడెం మదన్ మోహన్ ఏపీ హ్యూమన్ రైట్స్ డిఫెన్స్ కౌన్సిల్ జనరల్ సెక్రటరీగా నియమితులయ్యారు. శనివారం తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాదులోని ప్రధాన కార్యాలయంలో రియాన్ అంతర్జాతీయ మానవ హక్కుల రక్షణ మండలి డైరెక్టర్ ఎంకే జాన్ వెస్లీ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నట్లు మదన్మోహన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూమానవ హక్కులు వ్యక్తులకు వారి గౌరవాన్ని, హుందాతనాన్ని కాపాడుకోవడానికి, సమాజంలో సమానంగా జీవించడానికి శక్తినిస్తాయని అన్నారు. ప్రభుత్వాలు, ఇతరుల నుండి రక్షణ పొందేలా చేస్తాయని ఆయనన్నారు. ప్రజలకు అన్యాయం జరిగిన న్యాయపోరాటం చేసి హక్కులను కాపాడుటకు కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పదవి రావడానికి సహకరించిన డైరెక్టర్ ఎం.కె. జాన్ వెస్లీ, రియాన్ ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ చీఫ్ ఇంచార్జ్ షబ్బీర్, హ్యూమన్ రైట్స్ రాష్ట్ర సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

విద్యుత్ సమస్యలు పరిష్కరించాలి: ఏఈకి గ్రామస్తుల వినతి

విశాలాంధ్ర - బంగారుపాళ్యం: మండలంలోని మొగిలి పంచాయతీ గౌరీశంకరపురంలో నెలకొన్న విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని గ్రామస్తులు విద్యుత్ శాఖ ఏఈని కోరారు. ఆదివారం గ్రామంలో పర్యటించిన విద్యుత్ అధికారులకు గ్రామస్తులు తమ సమస్యలను వివరించారు.?గ్రామంలో పాతబడిన విద్యుత్ స్తంభాలు (డామేజ్ పోల్స్), తక్కువ ఎత్తులో ఉన్న వైర్లు ప్రమాదకరంగా మారాయని వారు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా మొగిలి గుడి వద్ద ఉన్న పాత ఐరన్ పోల్స్‌ను తొలగించి, వాటి స్థానంలో 11 మీటర్ల కొత్త పోల్స్‌ను ఏర్పాటు చేయాలని మొగిలి ప్రసాద్ నాయుడుతో కలిసి గ్రామస్తులు విన్నవించారు.ఏఈ సానుకూల స్పందన గ్రామస్తుల వినతిపై ఏఈ సానుకూలంగా స్పందించారు. విద్యుత్ సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా త్వరలోనే కొత్త పోల్స్ ఏర్పాటు పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మొగిలి గ్రామస్తులు, విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

హథిరాం బావాజీ ఆలయ నిర్మాణానికి సహకరించాలి

తిరుపతి ప్రజలు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పుణ్యకార్యంలో భాగస్వాములు కావాలి

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ :శ్రీ వెంకటేశ్వర స్వామివారితో సాక్షాత్తు పాచికలాడిన మహానుభావుడు శ్రీ స్వామి హథిరాం బావాజీ వారి స్మారకంగా నిర్మించబడుతున్న శ్రీ స్వామి హథిరాం బావాజీ నూతన ఆలయ నిర్మాణంపై ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆలయ వ్యవస్థాపకులు బుక్య శివ నాయక్ విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ స్వామి హథిరాం బావాజీ వారు కేవలం ఒక మహాసాధువే కాకుండా, త్యాగం, భక్తి, నిరహంకారానికి ప్రతీకగా నిలిచిన ఆధ్యాత్మిక మహానుభావుడని తెలిపారు. అటువంటి మహనీయుడి ఆలయాన్ని నిర్మించడం ప్రతి భక్తుడి అదృష్టమని, ఈ పుణ్యకార్యంలో తిరుపతి ప్రజలు, భక్తులు, దాతలు చురుకుగా పాల్గొనాలని కోరారు.అలాగే, ఈ నూతన ఆలయ నిర్మాణానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపి, అవసరమైన సహకారం, అనుమతులు, మౌలిక వసతులు కల్పించి ఈ మహత్తర ఆధ్యాత్మిక కార్యాన్ని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా 14 కోట్ల బంజారా సమాజం తరఫున నూతన సంవత్సర శుభాకాంక్షలు,మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రతి ఒక్కరూ ఆలయ నిర్మాణంలో భాగస్వాములై స్వామివారి దివ్య ఆశీస్సులు పొందాలని కోరారు.

జిల్లాలో కార్డెన్ సెర్చ్ : ద్విచక్ర వాహనాలు సీజ్.

విశాలాంధ్ర -చిత్తూరు: జిల్లావ్యాప్తంగా ఆదివారం పోలీసులు కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఇందులో భాగంగా ఎటువంటి రికార్డు లేని ఒక ఆటో తోపాటు 57 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకోవడంతో పాటు 200 లీటర్ల నాటు సారాను ధ్వంసం చేశారు. చిత్తూరు టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో అనుమానితులైన నలుగురిని అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ తనిఖీలు ప్రధాన ఉద్దేశం నేరాలను ముందస్తుగా అరికట్టి ప్రజల్లో భద్రత వాతావరణాన్ని బలపరచడం అసాంఘిక కార్యక్రమాలను నిరోధించడం ముఖ్య లక్ష్యమని పోలీసు అధికారులు తెలిపారు. ఆదివారం వేకుజామున జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో ఈ కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని పోలీసు అధికారులు తెలిపారు.

వినాయక స్వామి వారి సేవలో రాష్ట్ర పంచాయతీరాజ్ రూరల్ డెవలప్మెంట్ డైరెక్టర్

విశాలాంధ్ర పూతలపట్టు పూతలపట్టు నియోజకవర్గం ఐరాల మండలం, స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి స్వామివారిని దర్శించుకున్న రాష్ట్ర పంచాయతీరాజ్ రూరల్ డెవలప్మెంట్ డైరెక్టర్ స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారిని దర్శించుకున్న రాష్ట్ర పంచాయతీరాజ్ రూరల్ డెవలప్మెంట్ డైరెక్టర్ షణ్ముఖ కుమార్, స్వామి వారిని దర్శించుకున్నారు, వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు శేషవస్త్రం చిత్రపటాన్ని అందజేసిన దేవస్థానం చైర్మన్ సురేంద్ర బాబు అలియాస్ మణి నాయుడు ,ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, సూపర్డెంట్ వాసు, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

రక్తదానంతో మరొకరికి ప్రాణదానం

విశాలాంధ్ర-కోట: రక్తదానం మరొకరికి ప్రాణదానంతో సమానమని గూడూరు పట్టణానికి చెందిన మేడి పల్స్ రక్త నిధి కేంద్రం ఇంచార్జ్ ఎం సురేష్ అన్నారు. కోటమండలం చెందోడు గ్రామంలో మాజీ ప్రధాని స్వర్గీయ అటల్ బిహారి వాజ్ పేయి 100వ జయంతిని పురస్కరించుకుని ఆదివారం ఎంవి రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ దాతల నుండి సేకరించిన రక్తాన్ని అన్ని పరీక్షలు నిర్వహించి అనంతరం అవసరమైన గర్భిణీ స్త్రీలకు,తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు అందజేయడం జరుగుతుందన్నారు.గ్రామీణ ప్రాంతంలోని యువత రక్తదానంపై అపోహలు వీడి విరివిగా రక్తదానం చేసేందుకు ముందుకు రావాలన్నారు. అనంతరం దాతల నుండి రక్తాన్ని సేకరించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ విజయలక్ష్మి ఎం ధరణి రక్త నిధి కేంద్రం టెక్నీషియన్లు, రక్తదాతలు పాల్గొన్నారు.

బోయకొండలో వేలం ద్వారానే పొట్టేలు తలలు విక్రయాలు

విశాలాంధ్ర-చౌడేపల్లి: మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన బోయకొండ గంగమ్మ కు మొక్కులు చెల్లించువారు పొట్టేళ్లను అమ్మవారికి బలి ఇవ్వడం ఆనవాయితీగా వస్తున్నది బోయకొండ లో అధిక రేట్లు తలలు విక్రయిస్తున్నారని అపోహలు రావడంతో ఈవో ఏకాంబరం చర్యలు చేపట్టారు భక్తులకు వేలం ద్వారానే తలలో విక్రయించాలని ఆదేశాలు జారీ చేశారు 500 ,700 రూపాయల తోనే పొట్టేలు తలలు భక్తులకు ఇవ్వాలని తెలిపారు అదేవిధంగా ఆదివారం వచ్చిన భక్తులకు వేలం ద్వారానే విక్రయించారు ఈ కార్యక్రమంలో సోము మనీ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బంగారుపాళ్యంలో సీఐ ఆధ్వర్యంలో 'కార్డెన్ సెర్చ్'

విశాలాంధ్ర - బంగారుపాలెం : చిత్తూరు జిల్లా ఎస్పీ తుషార్ డ్యూడీ ఆదేశాల మేరకు పలమనేరు డీఎస్పీ దేగల ప్రభాకర్ పర్యవేక్షణలో బంగారుపాళ్యం అప్‌గ్రేడ్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని బంగారుపాళ్యం సీఐ కత్తి శ్రీనివాసులు ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది సమన్వయంతో చేపట్టారు.బంగారుపాళ్యం హెచ్‌డబ్ల్యూ పరిధిలో పాత నేరస్తుల నివాసాల్లో సోదాలు నిర్వహించి, డ్రగ్స్, గంజాయి వినియోగం, సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించారు. గంజాయి తాగేవారు, ఇతరులకు సరఫరా చేసే వ్యక్తుల ఇళ్లలో విస్తృత తనిఖీలు చేపట్టినట్లు సీఐ కత్తి శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా పాత నేరస్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ సామ్రాజ్, కానిస్టేబుల్ ద్వారక, నాటామై సుబ్రహ్మణ్యం తదితర పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

హమాలీ కార్మికులకు సంక్షేమ చట్టం ఏర్పాటు చేయాలి :పి మురళి

కార్మిక చట్టాల రద్దు వల్ల హమాలీ కార్మికులు ఉపాధి కోల్పోయే ప్రమాదముంది :కె రాధాకృష్ణ

విశాలాంధ్ర - తిరుపతి : శ్రీ బాలాజీ లారీ లోడింగ్అండ్ అన్ లోడింగ్ హమాలీ కార్మికుల తిరుపతి నగర 11వ మహాసభ గంధమనేని శివయ్య భవన్లో జరిగింది. ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యదర్శి మురళి ఏఐటియుసి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శిలు ఎన్ చంద్రశేఖర్ రెడ్డి కే రాధాకృష్ణ సిపిఐ నగర కార్యదర్శి జల్లా విశ్వనాద్. ఏఐటియుసి నగర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కేవై రాజా హమాలీ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎన్ డి రవి బాబు లు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు మరియు ప్రసంగించారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ హమాలీ కార్మికులకు సంక్షేమ చట్టం ద్వారా కార్మికులను ఆదుకోవాలని హమాలీ రంగం సేవా రంగం గా ప్రభుత్వం గుర్తించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాల వల్ల మరీ ముఖ్యంగా లేబర్ కోడ్ లు రావడం ద్వారా 8 గంటల పని విధానం 12 గంటలకు చేరుతుందని ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉందని హమాలీ కార్మికుల ఆరోగ్యం చెడిపోయే ప్రమాదం ఉందని ఇప్పటికే రిలయన్స్ డి మార్ట్ ఫ్లిప్ కార్ట్ పెద్ద పెద్ద భారీ షాపింగ్ మాల్ ల వల్ల పోటీ కార్మికులను పెట్టుకుని పనులు చేయించుకొని హమాలీ కార్మికుల కడుపు లు కొడుతున్నారని దీనికి వ్యతిరేకంగా రానున్న కాలంలో పెద్ద ఎత్తున పోరాటాలు సాగించవలసిన అవసరం ఎంతైనా ఉంది అని వారు అన్నారుహమాలీ కార్మికులకు సంక్షేమ చట్టం ఏర్పాటు చేయడం ద్వారా భవన నిర్మాణ కార్మిక సంక్షేమ సంఘం తరహా లో హమాలీ రంగాన్ని సేవా రంగంగా ప్రభుత్వం గుర్తించి హమాలీ కార్మికులను ఆదుకోవాలని హ మాలీ కార్మిక కుటుంబాలకు రక్షణగా నిలవాలని ఆ రకంగా హమాలీ కార్మిక సంక్షేమ చట్టం ఏర్పాటు చేయడం ద్వారా హమాలీ కార్మికులకు ఉపాధికి రక్షణ దొరుకుతుందని వారు అన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాల వల్ల ఏఐటియుసి పెద్ద ఎత్తున పోరాటాలు సాగిస్తోందని అందులో హ మాలీ కార్మికుల పెద్ద ఎత్తున పాల్గొనాలని అందుకు ఎర్రజెండా అండగా ఉంటుంది అని వారు అన్నారుగడిచిన రెండు సంవత్సరాల కాలంలో తిరుపతి నగరంలో హమాలీ కార్మికులు సాగించిన పోరాటాలు తీసుకువచ్చిన విజయాలను పెరిగిన కూలి రేట్లను హ మాలి కార్మిక సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన పోరాటాలను నగర ప్రధాన కార్యదర్శి ఎన్ డి రవి వివరించారు రానున్న రెండు సంవత్సరాల కాలంలో హమాలీ కార్మికుల కూలీరేట్ల పెంపు పో టి కార్మికుల నివారణ విస్తరణ దిశగా హమాలీ కార్మిక సంఘం పనిచేయాలని అయన అన్నారుఈ మహాసభల ప్రారంభం సందర్భంగా ఏఐటియుసి జెండాను హమాలీ వర్కర్స్ యూనియన్ సీనియర్ నాయకులు సుబ్రమణ్యం జెండాను ఆవిష్కరించారు ఈ మహాసభకు సెందిల్ అధ్యక్షత నిర్వహించారు వేదిక మీదకు నాయకులను హమాలీ వర్కర్స్ యూనియన్ నగర ప్రధాన కార్యదర్శి ఎన్ డి రవి ఆహ్వానం పలికారు ఇంకా ఈ మహాసభలో ఏఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి గోవిందస్వామి మరియు నగర ఆఫీస్ బేరర్స్ శ్రీనివాసులు మహేంద్ర సురేష్ రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారుహమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు నాగరాజు చిన్నబ్బా మోహన్ కుమార్ లోకేష్ మహేష్ భాష గణేష్ మునికృష్ణ శ్రీనివాసులు సాంబయ్య పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు

కూలిపోయేందుకు సిద్ధంగా ఉన్న ప్రభుత్వ పాఠశాల

విశాలాంధ్ర -వరదయ్యపాలెం : వరదయ్యపాలెం మండలం కలతూరు గ్రామంలో శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ పాఠశాల ఈ గ్రామంలో 10 సంవత్సరాలాగా శిథిలావస్థలో ఉన్న పాఠశాల కు సంబంధించి ప్రభుత్వ అధికారులకు గ్రామస్తులు ఎన్నిసార్లు తమ ఆవేదననువిన్నవించుకున్నా అధికారులు పట్టించుకోవట్లేదు చిన్నపిల్లలు ఆ స్కూల్లో వెళ్లి చదువుకోవాలంటేనే భయపడుతున్నారు దీనివల్ల పిల్లలు చదువుకో అంతరాయం కలుగుతుంది దీనివల్ల పిల్లలు

తల్లిదండ్రులు ఉపాధ్యాయులు కు కూడా పిల్లల పరిస్థితి ఈ విధంగా ఉంది అని వివరించారు మా పిల్లల పరిస్థితి గమనించి ఇకనైనా ప్రభుత్వ అధికారులు సరైన పాఠశాల ఏర్పాటు చేయవలసిందిగా కలుత్తూరు గ్రామస్తులు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు

నగిరి నింద్ర విజయపురం మండలాలను తిరుపతి జిల్లాలో కలపాలి

నగిరి లో అఖిలపక్ష పోరాట సాధన సమితి ఆధ్వర్యంలో నగరి బస్టాండ్ లో మానవహారం

విశాలాంధ్ర-పుత్తూరు/నగరి: నగిరి నింద్ర విజయపురం మండలాలను తిరుపతి జిల్లాలో కలపాలని కోరుతూ అఖిలపక్ష పోరాట సాధన సమితి ఆధ్వర్యంలో ఆదివారం నగిరి బస్టాండ్ నందు మానవహారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ ప్రధానంగా నగిరి నియోజక వర్గాన్ని రెండుగా విభజించి పుత్తూరు వడమలపేట మండలాలను తిరుపతి జిల్లాలో నగరి విజయపురం మండలాలను చిత్తూరు జిల్లాలో కలపడం జరిగింది. కానీ నగిరి నింద్ర విజయపురాన్ని తిరుపతి జిల్లాలో కలుపుతామని ప్రతిపక్ష నాయకులు ప్రస్తుతం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బహిరంగ సభలో ప్రకటించడం జరిగింది. ఆ తర్వాత మంత్రుల సబ్ కమిటీ కూడా అన్ని విధాలుగా విద్యా వైద్య ఆరోగ్యపరంగా రవాణ సౌకర్యం పరంగా తిరుపతి జిల్లా ఈ మూడు మండలాలనూ తిరుపతిలో జిల్లాలో కలపాలని ప్రకటించారు.కానీ ఇప్పుడు నిన్న జరిగిన కేంద్ర క్యాబినెట్లో కనీసం మూడు మండలాల గురించి ఎలాంటి చర్చ లేకుండా యధావిధి కొనసాగుతాయని చెప్పడాన్ని మూడు మండల ప్రజలు బాధతో ఆవేదనతో బాధపడుతున్నారు కావున ఇప్పటికైనా. రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు మీరు అనుభవజ్ఞులు విద్య వైద్య రవాణా పరంగా తిరుపతి జిల్లా మూడు మండలాలకు అనుకూలం కావున మీరు ప్రకటించిన విధంగా మూడు మండలాల్లో తిరుపతి జిల్లాలో కలపాలని ఈరోజు మాధవరం నిర్వహించడం జరిగింది సోమవారం ఓం శక్తి గుడి నుంచి ర్యాలీగా వెళ్ళి ఆర్డీవో కార్యాలయం దగ్గర నిరసన తెలియపరుస్తూ అనంతరం ఆర్డీవో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష పార్టీ నాయకులు కోదండయ్య బాబు మదన కుమార్ , వేలన్ గోపి రవి రాజవేలు సుబ్రమణ్యం సోము కన్నయ్య నాగూర్ నాగరాజు ప్రజా సంఘాల నాయకులు మునిరత్నం చంద్రశేఖర్ ప్రతాప్ ముత్తు సురేష్ నగోమి ధనలక్ష్మి హేమలత కలయివాని దీప నదియా మోహన్ బాబు వీరితోపాటు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలసిన జిల్లా ఉపాధ్యక్షురాలు

విశాలాంధ్ర-పలమనేరు : చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షురాలు కొలమాసనపల్లికి చెందిన పి.మంజులా రెడ్డి ఆదివారం పలమనేరు శాసనసభ్యులు అమర్నాథ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. పార్టీకి తాను అందించిన సేవలను గుర్తించి జిల్లా ఉపాధ్యక్షురాలు పదవిని కట్టబెట్టినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ ఆమె ఎమ్మెల్యేను గజమాలతో సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు. తనపై నమ్మకంతో జిల్లా పదవి కట్టబెట్టిన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడుకు మరియు స్థానిక ఎమ్మెల్యేకు రుణపడి ఉంటానని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు. పార్టీ పతిష్టతకు తన వంతు కృషి చేస్తానని అందరిని సమన్వయం చేసుకొని ముందుకు వెళ్తానన్నారు. ఈ కార్యక్రమంలో పలమనేరు మండల నాయకులు నాగరాజు రెడ్డి, సెల్వ రాజు, స్వతంత్ర బాబు, జగదీష్, వినోద్, నరేష్ రెడ్డి, భాస్కర్ నాయుడు,బేలుపల్లి క్రాస్ మణి, ఆనంద బాబు, మురళి, అమర్, సునీల్ రెడ్డప్ప పాల్గొన్నారు.

గణనాధుని సన్నిధిలో కర్ణాటక రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి

విశాలాంధ్ర-పూతలపట్టు: శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారిని దర్శించుకున్న కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ హేమలేఖ , కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు.వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాటు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు శేషవస్త్రం చిత్రపటాన్ని అందజేసిన దేవస్థానం ఏఈవోలు రవీంద్రబాబు, ధనపాల్, ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ కోదండపాణి, చిత్తూరు కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బోయకొండలో భక్తులరద్దీ

విశాలాంధ్ర-చౌడేపల్లి: మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన బోయకొండ గంగమ్మ ఆలయం నందు ఆదివారం భక్తుల రద్దీ ఉదయం 5 గంటల నుండి చలి మంచు, లెక్కచేయకుండా క్యూ లైన్ లందు భక్తులు వేచి ఉన్నారు. అమ్మవారి దర్శనం కోసం కొండంత జనం కొండంత వాహనాలతో నిండిపోయిన బోయకొండ భక్తుల సౌకర్యార్థంగా ఆలయ ఈవో ఏకాంబరం ఆలయ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు త్రాగునీరు తీర్థప్రసాదాలు క్యూలైన్లందు క్రమశిక్షణ వాహనదారులకు కొండపై ఇబ్బంది లేకుండా సిబ్బందిని కూడా ఆదేశాలు జారీ చేశారు ప్రధాన అర్చకులు అమ్మవారిని ప్రత్యేక అలంకరణ లో భక్తులకు దర్శనం కల్పించారు ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది సూపర్డెంట్ రామనాథం కృష్ణారెడ్డి సుధాకర్ రెడ్డి ముని రాజా తాతయ్య దొరస్వామి సురేంద్ర విజయ్ కుమార్ కిరణ్ మంజునాథ్ ముని రాజా చంగల్ రాయలు రమణ అర్చక సిబ్బంది గంగిరెడ్డి చంద్ర సుధాకర్ హరి ప్రసాద్ రాజన్న చిన్న గంగిరెడ్డి బాబు దాము వశిష్ట వేదపండితులు గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు

బైరెడ్డిపల్లిలో గంగమ్మకు పూజలు

విశాలాంధ్ర-బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండల కేంద్రంలోని గంగమ్మ గుడిలో పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల కేంద్రంలోని అన్ని గంగరాళ్ళకు పూజలు చేసి పొంగిళ్లు పెట్టడం ఆయనవాయితీ. ఈ సందర్భంగా ఎద్దులకు,దున్నపోతులకు స్నానాలు చేయించి,పసుపు పెట్టి పూజలు చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో మండల ప్రజలు బైరెడ్డిపల్లి తెలుగుదేశం మండల అధ్యక్షులు కిషోర్ గౌడ్ ఇంటి వద్దకు చేరి పూజా కార్యక్రమం ని ప్రారంభించడం జరిగినది.అనంతరం కట్టమీద గంగమ్మ,,బాట గంగమ్మ గుళ్ళల్లో పూజలు నిర్వహించారు. ఊరి పొలిమేరలో ఉన్నటువంటి గంగరాళ్లకు పూజలు చేయడం జరిగినది.

సిపిఐ శత జయంతి సందర్భంగా

పలమనేరులో ఎర్ర జండా ఆవిష్కరణ

ప్రజా సమస్యలపై పోరాటానికి సిపిఐ కార్యకర్తలు సన్నద్ధం కావాలి

సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి యస్. నాగరాజు పిలుపు

విశాలాంధ్ర- పలమనేరు : భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పలమనేరులో సిపిఐ పట్టణ కార్యదర్శి బుర్ర మంజునాథ్ బాబు నాయకత్వంలో పలమనేరు నియోజకవర్గ కార్యదర్శి చెన్నకేశవులు ఎర్రజెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎస్.నాగరాజు, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ స్థాపించిన నాటి నుండి నేటి వరకు సిపిఐ అణగారిన ప్రజల కోసం,భూమి కోసం, భుక్తి కోసం పోరాటం చేసిన, చేస్తున్న పార్టీ సిపిఐ అని కొనియాడారు.భారతదేశ స్వాతంత్ర్యం ఉద్యమంలో పాల్గొన్న పార్టీ ఎర్రజెండా పార్టీ అన్నారు స్వాతంత్ర ఉద్యమంలో ఎలాంటి పాత్ర లేని పార్టీలు కూడా ఈరోజు ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వస్తున్నారని ఏద్దేవా చేశారు. భారత దేశ సమగ్రతకు,సమైక్యతకు కృషి చేసిన జెండా ఎర్ర జెండా సిపిఐ జెండా అధికారం లేకపోయినా రైతు, ఉద్యోగుల, కార్మికులు, మహిళా, విద్యార్థి యువజన దళిత, గిరిజనుల సమస్యల పైన నిరంతరం పోరాటాలు చేస్తూ సమస్యల పరిష్కారం కోసం అగ్రభాగాన సిపిఐ పార్టీ ఉందని అన్నారు. రానున్న రోజుల్లో సిపిఐ కార్యకర్తలు పలమనేరు పట్టణ అభివృద్ధి పైన ప్రజా సమస్యల పైన పోరాటానికి సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలమనేరు పట్టణ సిపిఐ కార్యదర్శి బుర్ర మంజునాథ బాబు, సిపిఐ జిల్లా సమితి సభ్యులు వి.రమేష్, జే.ఆర్. పల్లి శాఖ కార్యదర్శి శంకరప్ప, రవి ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు సంజయ్, అమీష సమీర్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు

ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర -తిరుపతి : భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించి, 140 సంవత్సరాల పూర్తి చేసుకొని, 141 సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఆదివారం ఉదయం తిరుపతి నగరంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి, వేడుకలు జరుపుకున్నారు. మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఎదురుగా ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ నాయకులు, తేజోవతి, ముని శోభ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు జరిగాయి.ఈ సందర్భంగా మహిళా కాంగ్రెస్ తిరుపతి జిల్లా మాజీ అధ్యక్షురాలు తేజోవతి, ముని శోభలు మీడియాతో మాట్లాడారు. భారతదేశానికి స్వతంత్రాన్ని తీసుకొచ్చి, సమానత్వాన్ని ఇచ్చి, అంటరానితనాన్ని రూపుమాపి, పత్రికా స్వేచ్ఛను ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందన్నారు. దేశ జబాలో 85% ఉన్న ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనార్టీలకు రిజర్వేషన్లు ఇచ్చి, తద్వారా పై వర్గాలు ఉన్నత విద్యను అభ్యసించి, నేడు ఉద్యోగాలు చేస్తున్నారని తెలిపారు. దేశంలో మారుమూల గ్రామాల్లో ఆరోగ్య కేంద్రాలు, ప్రాథమిక పాఠశాలలు, రోడ్లు, వీధిలైట్లు, ఇంటింటికి కరెంట్ ఇచ్చిన పార్టీ కాంగ్రెస్సేనని పేర్కొన్నారు. భారత జాతీయ కాంగ్రెస్ పార్టీలో పనిచేయడం తమకు చాలా గర్వకారణంగా ఉందన్నారు. నేడు కేంద్రంలో, రాష్ట్రంలో ఉన్న అధికార ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై కాంగ్రెస్ పార్టీ అలుపెరగని పోరాటం చేస్తోందన్నారు. పార్లమెంటులో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ గారు, కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే గారు, కేంద్ర మాజీ మంత్రి చింతామోహన్ గారి నేతృత్వంలో కాంగ్రెస్ శ్రేణులు ఎక్కడికక్కడ ఉద్యమించి, ప్రజల్లో చైతన్యం తీసుకొస్తున్నట్లు తెలిపారు. రాబోవు రోజుల్లో కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

విశాలాంధ్ర అక్షరాక్షరం అభ్యుదయం
సబ్-ఎడిటర్స్ కావలెను
తిరుపతి ఎడిషన్ ఆఫీసులో పనిచేయుటకు సబ్-ఎడిటర్స్ కావలెను.
తెలుగు భాషపై పట్టు, వార్తలు, సామాజిక, రాజకీయ అంశాలపై పరిజ్ఞానం కలిగి ఉండాలి.
విద్యార్హతలు
డిగ్రీ పాసైయుండి తెలుగు టైపింగ్, ఫొటో షాప్, క్వార్క్ ఎక్స్‌ప్రెస్‌లో పేజీలు పెట్టగలిగి ఉండాలి.
గమనిక: అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును
ఎడిషన్ మేనేజర్
అడ్రస్: విశాలాంధ్ర ఎడిషన్ కార్యాలయం, డోర్ నెం.9-91/5, ఇందిరమ్మ గృహాలు ఎదురుగా దామినేడు, తిరుపతి రూరల్. సెల్: 9490952129